
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
శనివారం | 19-8-2017




జిల్లాకు మరో రెండు
విద్యాలయాలు
- నవోదయ, కేంద్రీయ పాఠశాలల ఏర్పాటుకు కేంద్రం ప్రకటన
- ఆనందం వ్యక్తం చేస్తున్న జిల్లా వాసులు
- మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఒత్తిడి
- ఏకతాటిపైకి రాజకీయ పార్టీలు

◆ జగిత్యాల అర్బన్ 9



20

పథకాల అమలులో ఫస్ట్..
తలసరి ఆదాయంలో లాస్ట్



కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం

- నాలుగేళ్లలో భారీగా తగ్గుముఖం
- వ్యవసాయాధారిత జిల్లాతో నిలకడ లేని ఆదాయం
- పరిశ్రమలు లేకపోవడంతో ఉపాధిపై ప్రభావం
- వరుస కరువు, ప్రకృతి వైపరీత్యాలతో పెరిగిన వలసలు
- ఆదాయం సృష్టించే మార్గాలపై పట్టింపులేని ప్రభుత్వం
- కుటీర, చిన్న తరహా పరిశ్రమలతో ఉద్యోగ అవకాశాలు
- సామాజిక, ఆర్థిక సర్వేలో తేలిన జిల్లా ఆర్థిక పరిస్థితి
- చివరి స్థానం దక్కించుకున్న జగిత్యాల జిల్లా
- ఆధ్యాత్మిక కారిడార్‌తో పెరగనున్న ఆదాయం

సంక్షేమ పథకాల అమలులో రికార్డులు సాధిస్తూ రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తున్న జిల్లా తలసరి ఆదాయంలో చిట్టచివరికి చేరింది. ప్రజల జీవన ప్రమాణ స్థాయి రెట్టింపవడంతో గడిచిన నాలుగేళ్లలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగింది. జిల్లా ప్రజల తలసరి ఆదాయం మాత్రం నాలుగేళ్లలో భారీగా పడిపోయింది. జిల్లాకు ఆధారమైన వ్యవసాయ రంగంలో నిలకడ లేకపోవడమే దీనికి కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఉన్న పరిశ్రమలు మూతపడడం, వరి, మొక్కజొన్న, పసుపు, మామిడి పంటల సాగు విస్తీర్ణానికి అనుబంధ పరిశ్రమలు లేకపోవడం వంటి పరిణామాలతో తలసరి ఆదాయం తగ్గుతోందని, జిల్లాలో ఆధ్యాత్మిక కారిడార్‌తో ఆదాయం పెరిగే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల 9

కోటి భావాలకు ప్రతీక..
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



కెమెరాకు చిక్కిన అద్భుత దృశ్యం 20



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సబ్సిడీ గొర్రెలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు
- కలెక్టర్ డాక్టర్ శరత్ 3

ఆలయాల్లో శ్రావణ సందడి
- తరలి వచ్చిన భక్తులు
- ప్రత్యేక పూజలు

◆ జగిత్యాల టౌన్/ధర్మపురి 20

జిల్లాలో భారీ వర్షం..
- జలమయమైన పలు కాలనీలు
- అన్నదాతల్లో ఆనందం

◆ జగిత్యాల అగ్రికల్చర్




జిల్లా కేంద్రంలోని ఓ ప్రాంతంలో కురుస్తున్న వర్షం 9

దోమల నివారణ

చర్యలు చేపడుతున్నాం

● డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా మలేరియా అధికారి



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లా వ్యాప్తంగా దోమల నివారణకోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్నాం. అలాగే మలేరియా అధికంగా ప్ర బలే గ్రామాల్లో ముందస్తు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం. పారిశుధ్యంపైప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో దోమల నివారణ కార్యక్రమాలు చేపడుతున్నారా...?

చంద్రశేఖర్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న 13 మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో దోమల నివారణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రస్తుతం గ్రామాల్లో మురికి కాలువలు, నీటి గుంతలు లేకుండా ఇప్పటి నుండే చర్యలు తీసుకుంటున్నాం. వర్షాలు పడితే నీరు నిల్వ కుండా చూసున్నాం. నీరు అధికంగా ఉండే ప్రాంతాల్లో దోమణ నివారణ కోసం మందులను స్ప్రే చేయిస్తున్నాం. నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడంతో సెప్టిక్ ట్యాంక్ గొట్టాలకు దోమ తెరల గ్లౌజులను వేయించేందుకు ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : రక్త నమూనాలు సేకరిస్తున్నారా..?

చంద్రశేఖర్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధారంగా జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్తనమూనాలను సేకరిస్తున్నాం. గ్రామంలో గ్రామ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు కలిసి ప్రతినెల 25 మందికి రక్త నమూనాలు సేకరించే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాం.ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రక్త నమూనాలను సేకరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్నారా...?

చంద్రశేఖర్ : మలేరియా నివారణ కోసం జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయితీరాజ్, రెవెన్యూ, గ్రామ ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను ముందస్తుగా చేపడుతున్నాం. వర్షాకాలంలో దోమలు విజృంభిస్తాయని ముందస్తుగా ప్రజలు రక్షణ చర్యలను తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నాం. మలేరియా ప్రబలిన గ్రామాల్లో ముందస్తుగా అవగాహన కల్పిస్తే ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడంతో పాటు ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలు లేకుండా చూసి అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయా...?

చంద్రశేఖర్ : జిల్లావ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేశాం. గతం సంవత్సరం మలేరియా ప్రబలినా ప్రాంతాల్లో ముందస్తుగా వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నాం. పాతలిస్టు ఆధారంగా జ్వర పీడితులకు రక్త నమూనాలు సేకరిస్తున్నాం.


కురులు... మగువులకు సిరులు..

● మారుతున్న అతివల హెర్ స్టైల్

● శుభకార్యాలు...పండుగ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: అతివలు తమ కురులను అల్లుకోవడంతోనే సరిపెట్టడం లేదు. ఆధునికతను జోడించి రకరకాల డిజైన్లతో తమ ముఖాకృతికి అనుగుణంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఆడపడుచులు అంటేనే అందం అన్నట్లుగా ముస్తాబవుతున్నారు. చీరకు తగ్గట్లు రకరకాల బ్లౌజ్ డిజైన్లను చేసుకుంటున్నారు. ఆకర్షణకు మరింత అందాన్ని పెంచుతూ తమ కురులనుమార్చుకుంటున్నారు. మహిళలకు అందమైన జడలు, అల్లికల కోసం కూడా బ్యూటీపార్లర్లలో సేవలందిస్తున్నారు. గతంలో నల్లని జుట్టు ఉంటేనే గొప్పగా భావించేవారు. ఇప్పుడు నల్లనిజుట్టుకు బదులు రకరకాల రంగులను కూడా ఉపయోగిస్తున్నారు. ఖరీదైన దుస్తులు వేసుకున్నా కూడా అందుకు తగ్గ రీతిలో హెర్‌స్టైల్‌ను చూపించడానికి తాపత్రయపడుతున్నారు. అమ్మాయిలు లాంగ్ బాడ్జ్ కటింగ్‌కు ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా సిల్వర్, గోల్డ్ రంగులను కూడా వెం ట్రుకలకు వేసుకుంటున్నారు.అతివల హెర్ స్టైల్‌కు వంద రూపాయలనుంచి వెయ్యి రూపాయల వరకు కూడా ఖర్చు చేస్తున్నారు. హెర్‌కలరింగ్‌లో కూడా ఎన్నెన్నో ఫ్యాషన్లు పాటిస్తున్నారు. బ్లూ, రెడ్స్, పర్పుల్, ఎల్లో లాంటి కలర్స్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. ఇలా ఎన్నెన్నో రంగులు జుట్టుకు వేసుకుంటూ కనువిందు చేస్తున్నారు.





ఈ జాగ్రత్తలు పాటించాలి.

● ప్రతిరోజు చన్నీటి తలస్నానం చేస్తే జుట్టుకుదుల్లు గట్టిపడుతాయి.

● వేడి నీళ్లు ఎక్కువగా తలకు పోయడం వల్ల జుట్టు కుదుళ్లు వేడికి దెబ్బతిని జుట్టు ఊడిపోతుంది.

● శాంపూల కంటే కుంకుడుకాయ రసంతో తలంటుకోవడం మంచిది.

● రోజుకు వంద ఎంట్రుకలు ఊడిపోయినా వంద వెంట్రుకలు మళ్లీ రావడం ఆరోగ్య లక్షణం.


● జుట్టు ఎక్కువగా పెరగాలంటే ఆకు కూరలను ఎక్కువగా తినడం మంచిది. మాంసం కృతుల ఆహారం జుట్టు పుట్టడానికి, పెరగడానికి మంచిది. మొలకెత్తిన విత్తనాలు ఉదయం తింటే బాగుంటుంది.

● తలస్నానం చేసిన తరువాత జుట్టు పూర్తిగా ఆరిన తరువాతే కొబ్బరి నూనె రాస్తే కుదుళ్ల పాడు చేయకుండా కాపాడుతుంది.

లైఫ్ స్టైల్









● జడలతో కొత్త అందాలు...

- పోకల లావణ్య, గృహిణి



గతంలో కంటే ఇప్పుడు జడలతో కొత్త స్టైళ్లలో రూపొందిస్తున్నారు. యువతులు కూడా దీన్ని ఇష్టపడుతున్నారు. హెయిర్ స్టైల్‌లలో జాగ్రత్తలు పాటించకుంటే కురులు పాడైపోయే ప్రమాదం ఉంది. జుట్టు ఎక్కువగా పెరగాలంటే ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి.మాంసం కృతుల ఆహారం జుట్టుపుట్టడానికి, పెరగడానికి మంచిది.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4) ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5) ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6) మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం 4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.



9) సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

సవరణలతో సహా

జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి

● సీహెచ్ సత్తయ్య, ఏఐజీడీఎస్‌యూ జిల్లా నాయకుడు

సిరిసిల్ల టౌన్ : ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి.గ్రామీణ తపాల ఉద్యోగులందరికీ ఎనిమిది గంటల పని, సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలి. టార్గెట్ల పేరుతో వేధించడం ఆపివేయాలి. పేమెంట్ బ్యాంక్, కోర్ బ్యాంకింగ్ సోల్యూషన్స్ మొదలైన టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని,ఆర్‌పిఎల్ఐ, గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పాటు భవిష్యత్‌లో ప్రవేశపెట్టే స్కీములన్నింటినీ పనిభారంలోకి తీసుకోవాలి. 2004 ముందు, తర్వాత నియమింపబడిన జీడీఎస్‌లకు పెన్షన్ ఇవ్వాలి. పదవీవిరమణ చేసిన 161/2 నెలల జీతం గ్రాడ్యూటీ చెల్లించాలి. పదోన్నతులు కల్పిస్తూ ఖాళీగా ఉన్న 25శాతం పోస్టుమెన్ ఉద్యోగాలనుసీనియారిటీ ద్వారా, 25శాతం మెరిట్ ద్వారా భర్తీ చేయాలి. మిగతా 50 శాతం ఎంటీఎఎస్‌లకు కేటాయించిన ఖాళీలు భర్తీ కాకుండా మిగిలిపోతే ఓపెన్ మార్కెట్ ద్వారా కాకుండా ఆ ఖాళీలను జీడీఎస్‌లచే భర్తీ చేయాలి. 25శాతం పీఏ పోస్టులు జీడీఎస్‌లు పీఏ పరీక్షలు రాయడానికి వయోపరిమితి 40 సంవత్సరాలకు పెంచాలి. జీడీఎస్‌లకు మూడు సార్లు బదిలీ సౌకర్యం కల్పించాలి.



ఉద్యోగి వాయిస్

కేసు నమోదు

ధర్మపురి: రాయపట్నంలో కాసారపు జ్యోతి అనే మహిళను వేధింపులకు గురి చేసిన మామ సత్తయ్య, అత్త శోభ, బావలు వెంకటేష్, రాంచరణ్, తోటి కోడళ్ల లావణ్య, రమా, మరిది శ్రీకాంత్‌పై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. జ్యోతి భర్త గతంలోనే చనిపోయాడు. వరకట్నం కింద ఇచ్చిన డబ్బులను ఆమెకు ఇవ్వకుండా వారందరు జ్యోతిని వేధింపులకు గురిచేసినట్లు తెలిపారు.







సబ్సిడీ గొర్రెలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

● జిల్లా కలెక్టర్ శరత్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన సబ్సిడీ గొర్రెలను లబ్ధిదారులు విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆర్డీవో కార్యాలయంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

4,300 యూనిట్లు అందజేత

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడుతగా 10,557 గొర్రెల యూనిట్లను అందించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 4,300 యూనిట్లను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. గొల్లపెల్లి, పెగడపల్లి మండలాల్లో మందకొడిగా సాగుతుందని, అధికారులు వేగం పెంచాలన్నారు. జిల్లాలో రోజుకు 70 యూనిట్ల చొప్పున వారానికి 490 యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఏ రోజుకారోజు గొర్రెల యూనిట్లను పంపిణీ చేసిన వెంటనే ఈలాక్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్, పశుసంవర్ధక శాఖ అధికారి అశోక్ రాజు, ఎక్సైజ్ సూపరింటెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.

వీఆర్‌వోపై సస్పెన్షన్ వేటు

పెగడపల్లి: పెగడపల్లి మండలంలోని నంచర్లలో శుక్రవారం జిల్లా కలెక్టర్ శరత్ ఆకస్మికంగా పర్యటించి రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ సక్రమంగా లేదంటూ వీఆర్‌వో అనంతరావును సస్పెండ్ చేశారు. మండలంలోని దోమలకుంటలో హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కలెక్టర్ శరత్ అనంతరం ఆర్డీవో నరేందర్‌తో కలిసి రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ ఎలా చేశారో పరిశీలించేందుకు నంచర్లకు వెళ్లారు. రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో రైతు సర్వే నెంబర్ వారిగా పహాణి రాసి, రైతులకు చూపించి సంతకాలు తీసుకోవాల్సి ఉండగా రికార్డులు చూపించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వీఆర్‌వోను సస్పెండ్ చేశారు. లక్ష్మారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఎంఆర్‌వో ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



నేడు జాబ్‌మేళా

మల్యాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కంప్యూటర్స్, హోటల్ మేనేజ్‌మెంట్ తదితర 43రకాల వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణతో పాటు ఆయా రంగాలకు చెందిన సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శనివారం మల్యాల ఐకేపీ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఏపీవో చినరాజయ్య తెలిపారు. 19నుంచి 30సంవత్సరాలున్న నిరుద్యోగ యువతి, యువకులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు. మల్యాల, పెగడపల్లి మండలాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి


బుగ్గారంలో నాయకుల నివాళులు


మల్యాలలో వేడుకల్లో గౌడ సంఘ ప్రతినిధులు


ధర్మపురిలో వేడుకల్లో పాల్గొన్న నేతలు


గొల్లపల్లిలో పాపన్న చిత్రపటానికి నివాళులు

బుగ్గారం: మండల కేంద్రంలో శుక్రవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘ అధ్యక్షుడు మూల శ్రీనివాస్‌గౌడ్, పట్టణ గౌడ సంఘ అధ్యక్షుడు నగునూరి రామగౌడ్, మార్కెట్ డైరెక్టర్ పొన్నం సత్తయ్యగౌడ్, వార్డు సభ్యులు పొన్నం శంకర్, నగునూరి నర్సాగౌడ్, గౌడ సంఘం నాయకులు రామక్రిష్ణ, రవి, మడ్డి చంద్రయ్య, మల్లేష్, సింగం మల్లేష్, రాములు, అరిగెల లత, రవి పాల్గొన్నారు.

ధర్మపురిలో..

మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు శివలింగు లక్ష్మినర్సయ్యగౌడ్, గౌరవ అధ్యక్షులు సుదవేని నర్సాగౌడ్, ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్, ఉపాధ్యక్షులు లింగాల మల్లయ్యగౌడ్, నేతలు పెరుమాల్ల ఎల్లాగౌడ్, మొగిలిపాక చంద్రయ్య, శ్రీనివాస గౌడ్, స్వామి, సాయిల్, వంశీ, వినయ్, శేఖర్, అశోక్ పాల్గొన్నారు.

మల్యాలలో..

సర్వాయి పాపన్న జయంతిని మండలం వ్యాప్తంగా గౌడ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాంపెల్లిగౌడ్, పొన్నం నాగరాజుగౌడ్, మంద తిరుపతిగౌడ్, యాగండ్ల సుమన్, పంజాల మల్లేశం గౌడ్, బుర్ర ఆంజనేయులుగౌడ్, మల్లేశం, లక్ష్మీనారాయణ, పొన్నం మల్లేశంగౌడ్ పాల్గొన్నారు.

గొల్లపల్లిలో..

సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్, ప్రధాన కార్యదర్శి పొన్నం స్వామిగౌడ్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు చెవులమద్ది హన్మాండ్లు, నాయకులు బుర్ర మహేష్ గౌడ్, రేవెళ్లి లక్ష్మన్ గౌడ్, చెన్నాడి రాజసింహా రావు, బత్తిని వెంకటేష్, లక్ష్మీరాజం, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన డీఈవో

కొడిమ్యాల: రాంసాగర్ పాఠశాలను జగిత్యాల డీఈవో వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. పాఠశాల పరిసరాల్లో పెంచుతున్న మొక్కలను చూసి సంతృప్తిని వ్యక్తం చేసారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలను తెలుసుకున్నారు. పాఠశాలలో డిజిటల్ తరగతి గదులను పరిశీలించారు. పరిశీలనలో ఎంఈవో వెంకటేశ్వర్‌రావు, హెచ్ఎం దేవయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేటి ఇంటర్వ్యూలు వాయిదా

మల్యాల: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించేందుకు గాను అర్హుల ఎంపిక చేసేందుకు శనివారం నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలను వాయిదా వేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ మూర్తి తెలిపారు. దరఖాస్తులు చేసుకునేందుకు ఆన్‌లైన్ సేవలు కొనసాగుతున్నందున వాయిదా వేయడం జరిగిందని, తదుపరి ఇంటర్వ్యూలు నిర్వహించే తేదీలు తెలుపుతామని ఎంపీడీవో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ జరిపిన సీడీపీవో విజయలక్ష్మీ

గొల్లపల్లి: ఈ నెల 16న ఆంధ్రజ్యోతి మినీలో' అంగన్‌వాడీ కార్యకర్తల ఇష్టారాజ్యం ..విధులకు డుమ్మా.. తెరచుకోని అంగన్‌వాడీ కేంద్రం' పేరిట ప్రచురితమైన కథనానికి మల్యాల ప్రాజెక్టు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం సీడీపీవో విజయ లక్ష్మీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మణెమ్మ గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట కోడ్ నెం. 217 అనే నెంబర్ గల అంగన్‌వాడీ కేంద్రంను సందర్శించి విచారణ జరిపారు. చర్యల నిమిత్తం పీడీకి సమర్పించనున్నట్లు సీడీపీవో విజయలక్ష్మీ తెలిపారు.

మొక్కలు నాటిన వికలాంగులు

కొడిమ్యాల : కొడిమ్యాల ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం వికలాంగ విద్యార్థులు మొక్కలను నాటారు. ట్రీగార్డ్‌ను వికలాంగుల ప్రత్యేక ఉపాధ్యాయుడు సురేష్ ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం శంకరయ్య, పీడీ బన్సీలాల్ పాల్గొన్నారు.

వినాయక నవరాత్రోత్సవాలను విజయవంతం చేయాలి

● ధర్మపురి సీఐ శ్రీనివాస్


నవరాత్రోత్సవాలపై సీఐ సమన్వయ సమావేశం

ధర్మపురి: వినాయక నవరాత్రోత్సవాలను విజయవంతం చేయాలని ధర్మపురి సీఐ సీహెచ్ శ్రీనివాస్ కోరారు. స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో వినాయక నవరాత్రోత్సవాల కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులతో శుక్రవారం సమన్వయ సమావేశం జరిగింది. వినాయక నవరాత్రోత్సవాల కోసం 22 న సమీక్ష సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎస్ఐ రామక్రిష్ణ, ట్రాన్స్‌కో ఏఈఈ మహేందర్, ఎంపీటీసీలు సంగనభట్ల దినేష్, ఇంద్రాల మల్లేశం, ఉపసర్పంచ్ ఇందారపు రామయ్య, జైనా పీఏసీఎస్ చైర్మన్ సౌళ్ల నరేష్, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు పెరుమాల్ల ఎల్లాగౌడ్, అబ్దుల్‌సలీం, బండారి లక్ష్మణ్, సంగి శేఖర్, లక్ష్మణ్, నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేసిన సిబ్బంది


కొత్తపేటలో వాక్సినేషన్ ఇస్తున్న వైద్య సిబ్బంది

కొడిమ్యాల: ఐదు గ్రామాల్లో కొడిమ్యాల వైద్య సిబ్బంది తట్టు నివారణ టీకాలను విద్యార్థులకు వేశారు. నమిళికొండ, కొడిమ్యాల ఆదర్శ పాఠశాల, కొండాపూర్, తిర్మాలాపూర్, బొల్లోని చెరువు గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వంశీకృష్ణ తెలిపారు. ఐదు గ్రామాల్లో 890 మందికి టీకాలను వేసినట్లు తెలిపారు.కార్యక్రమాల్లో హెచ్ఎంలే దేవయ్య, మల్లేశం, ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు, వైద్యులు వంశీకృష్ణ, రాజ్‌కుమార్, సూపర్‌వైజర్ జగదీశ్వర్, సీహెచ్‌వో నర్సయ్య, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

వెల్గటూర్‌లో..

మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం వైద్య సిబ్బంది మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ ఇచ్చారు. వెల్గటూర్ పీహెచ్‌సీ పరిధిలో 586, అంబారిపేట పీహెచ్‌సీ పరిధిలో 441 మంది విద్యార్థులకు వాక్సినేషన్ ఇచ్చినట్లు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ విప్లవ శ్రీ పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పూడూర్‌లో ఆలయ జీర్ణోద్ధరణ పూజలు

కొడిమ్యాల: పూడూర్‌లోని పాత ఆలయం ఆవరణలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పూజలను పండితులు శుక్రవారం చేశారు. పురాతన ఆంజనేయస్వామి ఆలయంలో ఉత్సవ మూర్తులు భిన్నం కావటంతో గ్రామస్తులు నూతన విగ్రహ ప్రతిష్టాపనకు పూనుకున్నారు. మహిళలు మంగళ హారతులతో పూజలో పాల్గొన్నారు. మొదటి రోజు హోమం నిర్వహించారు. శనివారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న మహిళలు

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

వెల్గటూర్: విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సీజీఆర్ఎఫ్ చైర్మెన్ క్రిష్ణయ్య పేర్కొన్నారు. రాజారాంపెల్లి గ్రామంలో శుక్రవారం వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) కార్యక్రమం నిర్వహించారు. ధర్మారం, వెల్గటూర్, జూలపెల్లి మండలాల విద్యుత్ సమస్యలపై చర్చించారు. ఎండపెల్లి 132 కేవీ సబ్‌స్టేషన్ నుండి ధర్మారం సబ్ స్టేషన్ వరకు ఉన్న రెండు 33 కేవీ లైన్లతో ఇబ్బంది ఉన్నందున టవర్లు ఏర్పాటు చేయాలని రైతు మల్లారెడ్డి కోరాడు. ధర్మారం మండలం నుంచి కేటగిరీ మార్పు చేయాలని కొందరు కోరారు. కొండాపూర్ గ్రామంలో రోడ్డు పైన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పక్కకు మార్చాలని రైతు రాజిరెడ్డి కోరాడు. అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని చైర్మెన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, టెక్నికల్ మెంబర్ ఈశ్వరయ్య, ఇండిపెండెంట్ మెంబర్ ఆనందరావు, డీఈ సంపత్ రెడ్డి, ఏవో లక్ష్మణ్, ఏఏవో సత్యనారాయణ రావు, జేఏవో సత్యనారాయణ, ఏడీఈ సంపత్ కుమార్, ఏఏఈలు తిరుపతి, మహేంధర్ రెడ్డి, మునీందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పై డీఎస్పీ విచారణ

గొల్లపల్లి : భీంరాజ్ పల్లె గ్రామంలో జరిగిన సంఘటన పైన మోదైన ఎస్సీ ఎస్టీ ఆట్రాసిటి కేసు పై జగిత్యాల డీఎస్పీ కరుణాకర్ శుక్రవారం సంఘటనస్థలి వద్ద బహిరంగ విచారణ జరిపారు. గ్రామానికి చెందిన కొలగాని సంతోష్ అనే యువకుడు పొలం పనులు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన రేవేళ్లి మహేష్ గౌడ్ అనే వ్యక్తి కర్రతో దాడి చేసి కులం పేరుతో దూషించాడని గొల్లపల్లి ఎస్సై ఉపేంద్ర చారికి న్యాయం కోసం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఎస్పీ పోలీసు అధికారులతో కలిసి విచారణ జరిపారు. ఆయన వెంట ధర్మపురి సీఐ శ్రీనివాస్, ఎస్సై ఉపేంద్ర చారి ఉన్నారు.

పాలకుల వైఖరికి నిరసనగానే మహాపాదయాత్ర

మల్యాల : కొడిమ్యాల మండలంలోని పోతారం చెరువు నుంచి ఎల్లంపెల్లి నీటిని మల్యాల, కొడిమ్యాల మండలాలకు అందించే చర్యలను పాలకులు చేపట్టకపోవడం పట్లనే అన్ని వర్గాల ఆధ్వర్యంలో రేపటి నుంచి రెండు రోజుల పాటు మహాపాదయాత్ర చేపడుతున్నట్లు టీడీపీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం ఆయన అఖిలపక్షాల సమావేశంలో మాట్లాడారు. పోతారం రిజర్వాయర్ పనులు 90శాతం పూర్తికాగా, ఎల్లంపెల్లి నీటిని రిజర్వాయర్ ఉన్న చోట కాకుండా, ఇతర వేములవాడ ప్రాంతానికి తరలించడంతో రైతాంగంకు తీవ్రనష్టం వాటిల్లుతోందన్నారు. టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గణేష్ పాల్గొన్నారు.

విజయలక్ష్మి రైస్‌మిల్లులో అధికారుల తనిఖీలు

గొల్లపల్లి : గొల్లపల్లి రెవెన్యూ పరిధిలోని జగిత్యాల-ధర్మారం ప్రదాన రహదారి ప్రక్కన ఉన్న విజయలక్ష్మీ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో జిల్లా సహాయ పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు మిల్లులోని స్టాక్, సేలింగ్ రిజిష్టర్‌లను, రికార్డులను పరిశీలించిన అనంతరం సీఎంఆర్ వరిధాన్యంను తనిఖీ చేశారు. ప్రభుత్వం రబీ సీజన్‌లో అప్పగించిన సీఎంఆర్ వరిధాన్యంను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలని నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో మల్యాల డీటీ రవికాంత్, మెట్‌పల్లి ఫుడ్ ఇన్స్‌పెక్టర్ మాధవి ఉన్నారు.

ఉత్తమ ఫోటోగ్రాఫర్‌కు సత్కారం

మల్యాల: ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మల్యాలలో కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉత్తమ ఫోటోగ్రాఫర్ జక్కని సుధాకర్‌ను ఆయన శిష్యుడు మండలోజు శ్రీనివాస్ తదితరులు సత్కారం చేశారు. సర్పంచి నెళ్ళ అరుణ, ఉపసర్పంచ్ మంద తిరుపతిగౌడ్, ఎంపీటీసీ దూస వెంకన్న ఫోటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ ఫోటో గ్రాఫర్స్ ఈసీమెంబర్‌గా నియమితులైన ఏవీఎల్ఎన్ చారిని సన్మానించారు. చక్రంగౌడ్, రాయమల్లు, వేణు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక

గొల్లపల్లి : మల్లన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 12న ఉమ్మడి జిల్లా స్థాయిలో అండర్-14 విభాగంలో జరిగిన సాఫ్ట్‌బాల్ క్రీడాపోటీల్లోసందీప్, మనోజ్, సునీల్, సాయికిరణ్, మంజుల, గౌతమి అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు పీఈటీ సిరకొండ వేణు తెలిపారు.

వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులను ప్రజా ప్రతినిధులు భీమ సంతోష్, భీమ సత్తయ్య, ఎస్ఎంసీ చైర్మన్ సిద్దంకి మల్లారెడ్డి,హెచ్ఎం, ఎంఈవో జమునా దేవి, అధ్యాపకులు,గ్రామస్థులు అభినందించారు.

భగవంతుడి ఆరాధానతోనే ప్రశాంతత

– శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి


ఆధ్యాతికోపన్యాసం ఇస్తున్న దేవనాథ జీయర్ స్వామి

మెట్‌పల్లి: భగవంతుడి ఆరాధానతోనే ప్రశాంతత సాధ్యమవుతుందని శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నివాసంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను దేవనాథ జీయర్‌స్వామి నిర్వ హించారు. భక్తులకు తీర్థప్రసాదాల వితరణ, ఆశీర్వాదం అందిం చారు. దేవనాథ జీయర్ స్వామి వద్ద ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సరోజ దంప తులు ఆశీర్వాదం పొందారు. భక్తులనుద్దేశించి దేవనాథ జీయర్‌స్వామి ఆధ్యాత్మికోపన్యాసం ఇచ్చారు. ఆధ్యాత్మికత వల్ల బహుళ ప్రయోజనాలు అందుతాయన్నారు. మానవలందరూ భగవంతుని పిల్లలే నని అన్నారు. కాగా శ్రీశ్రీశ్రీ రామానుజుల జీయర్ స్వామి విగ్రహాన్ని ప్రపంచంలోనే రెండో పెద్దదిగా హైద్రాబాద్‌లోని శంషాబాద్‌లో ఏర్పాటు చేయడానికి పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ


రికార్డులు తనిఖీ చేస్తున్న జడ్పీ సీఈవో పద్మజ

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయాన్ని శుక్రవారం జడ్పీ సీఈఓ పద్మజ రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అధికారులు, ఉద్యోగులకు పలు సూచనలు అందించారు. 13వ ఫైనాన్స్, జనరల్ ఫండ్, బీఆర్‌జీఎఫ్ ఫండ్‌లకు సంబందించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి నేతల సంబరాలు

మెట్‌పల్లి: కోరుట్ల నియోజకవర్గ తెలంగాణ జాగృతి కన్వీనర్‌గా నూతనంగా జావిద్ నియామకం కావడం పట్ల శుక్రవారం పలువురు నాయకులు సంబరాలు నిర్వహించారు. నూతనంగా నియామకమైన జావిద్‌కు ఎమెల్యే విద్యాసాగర్‌రావు మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌డీఎస్‌ఎల్‌ను స్వాధీనం చేసుకోవాలి


రిలే నిరాహారదీక్ష చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి: బోధన్, ముత్యంపేట, ముంబోజిపల్లి ఎన్‌డీఎస్‌ఎల్ కర్మాగారాలను ప్రభుత్వం వెంటనే టేకోవర్ చేసుకోవాలని మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం 203వ రోజు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసం వద్ద కాంగ్రెస్ రిలే నిరాహార దీక్ష శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఎన్‌డీఎస్‌ఎల్ కర్మాగారాలను సర్కారు టేకోవర్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

మెట్‌పల్లి: పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్త బస్టాండు సమీపంలో గౌడ యువజన సంఘం నాయకులు సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపన్న చేసిన సేవలు, ఉద్యమాలను కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వాయి పాపన్న గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, నాయకులు నర్సాగౌడ్, ఎనగందుల శ్రీనివాస్‌గౌడ్, దయ్య రాజారాం, అందె మారుతి, లింగంపల్లి సంజీవ్, శంకర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మెట్‌పల్లిలో వేడుకల్లో పాల్గొన్న సంఘం నేతలు


మెట్‌పల్లి మండలం వెల్లుల్లలో...

● **మెట్‌పల్లి మండలంలో....**

మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. వెల్లుల్ల గ్రామంలో సర్వాయి పాపన్న చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. సర్వాయి పాపన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మెట్‌పల్లి మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్, నాయకులు జుంగుల గంగారాం, జుంగుల మారుతి గౌడ్, పల్లి శేఖర్ గౌడ్, రాజాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

● **ఇబ్రహీంపట్నం మండలంలో...**

మండల కేంద్రంలో శుక్రవారం సర్వాయి పాపన్న జయంతి వేడుకలను పలువురు గౌడ సంఘ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

● **మల్లాపూర్ మండలంలో...**

మండల కేంద్రంలో శుక్రవారం సర్వాయి పాపన్న జయంతి వేడుకలను పలువురు గౌడ సంఘ నేతలు ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్, చిట్టాపూర్, రేగుంట తదితర గ్రామాల్లో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘ నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


సీఎం సహాయ నిధిని సద్వినియోగించుకోవాలి

● **ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

మెట్‌పల్లి: సీఎం సహాయ నిధిని నిరుపేదలకు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండల కోమటి కొండాపూర్‌కు చెందిన అబ్బిడి రాము కుటుంబానికి మంజూరు అయిన రూ. 5 లక్షల విలువ గల చెక్కును ఎమ్మెలే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విదంగా కోరుట్ల నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కు లను అందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జలేశ్, తహసీల్దార్ సుజాత, పలువురు నాయకులు పాల్గొన్నారు.


చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

శతాధిక వృద్ధురాలి మృతి



ఇబ్రహీంపట్నం: మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు పసునూరి గంగుబాయి (102) శుక్రవారం మృతి చెందారు. పసునూరి గంగుబాయి భర్త దివంగత రాజాసింగ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా గుర్తింపు పొందాడు. 1984లో రాజాసింగ్ మరణించా రు. కాగా గంగు బాయి కళ్లను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకూర్తి వైద్యులు సేకరించారు.

నియామకం

మల్లాపూర్: మల్లాపూర్ మండల ముత్యంపేట గ్రామ బీసీ యువజన వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సబ్బని హరిష్‌ను నియామకం చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను శుక్రవారం సంఘ రాష్ట్ర నాయకులు మిట్టపల్లి కృష్ణమూర్తి పంపిణీ చేశారు. ముత్యంపేట గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని నియమాకం చేసినట్లు తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలి

మల్లాపూర్: ప్రభుత్వం లక్ష్యం మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ మండల శాఖ నాయకులు వనతడపుల నాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అర్హులందరికి ఇళ్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు రుబెల్లా టీకాలు తప్పనిసరి


విద్యార్థులకు టీకాలు వేస్తున్న నాయకులు, వైద్య సిబ్బంది

మెట్‌పల్లి: విద్యార్థులకు రుబెల్లా టీకాలు తప్పనిసరిగా వేయించాలని మెట్‌పల్లి రెండో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గజం లక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రెండో వార్డులో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సినేషన్ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమే ప్రారం భించారు. పాఠశాలలోని విద్యార్థులకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యా యులు, నాయకులు, అంగన్‌వాడీటీచర్లు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 20వ వార్డులో గల ప్రభుత్వ పాఠశా లలో టీకాలు వేసే కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహ్మద్ శాఖీర్ సిద్ధిఖీ ప్రారంభించారు.

ఇబ్రహీంపట్నం మండలంలో...

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తి గ్రామంలో విద్యార్థులకు శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది టీకాలు వేశారు. లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జాజాల జగన్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● **వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన జడ్పీ సీఈఓ**

మల్లాపూర్: మండలంలోని సిర్‌పూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వ్యాక్సినేషన్‌ను శుక్రవారం జడ్పీ సీఈఓ పద్మజ రాణీ పరిశీలించారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు వురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

మెట్‌పల్లి: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మెట్‌పల్లి ఎస్సై అశోక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడారు. ర్యాగింగ్ ను నిషేదించడం జరిగిందన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడి విద్యార్థులు తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కళా శాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకట రమణ ,పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఐ అశోక్

నత్తనడకన స్త్రీశక్తి భవన నిర్మాణం

● ఐదేళ్లుగా పూర్తికాని వైనం

రాయికల్: మహిళలకు పలు పథకాల ద్వారా లబ్ధి చేకూర్చుతున్న ఇందిరాక్రాంతి పథకం వేలాది మంది కూలీలకు ఉపాధిపనులను అందిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం సిబ్బందికి కార్యాలయాల ఏర్పాటుకు తలపెట్టిన స్త్రీశక్తి భవన నిర్మాణ పనులు అధికారుల అలసత్వం, గుత్తేదారుల నిర్లక్ష్యంవల్ల మందకొడిగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఇందిరాక్రాంతి పథకం ద్వారా మహిళలకు రుణాలు అందజేస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు, సాధికారతకు కృషి చేస్తుంది. అందుకు మండల సమాఖ్య సమావేశాల నిర్వాహణ, శిక్షణకు మహిళలకు ప్రత్యేక భవనం ఉండాలనే ఉద్ధేశ్యంతో ఐదేళ్ల కిందట మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలకు సమీపంలో స్త్రీశక్తి భవన నిర్మాణాలకు రూ.



రాయికల్‌లోని స్త్రీశక్తి భవనం


25 లక్షలు మంజూరు కావడంతో 2012 జూలై2న పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభించి ఐదేళ్లు దాటినా పూర్తికాలేదు.

● పనులు పూర్తయితే ఎంతో సౌకర్యం..

మండలవ్యాప్తంగా మొత్తం 1,070 స్వశక్తి సంఘాలు ఉండగా సుమారు14వేలమంది మహిళలు సభ్యులుగా 47 గ్రామైఖ్య సంఘాలు ఉన్నాయి. వీరికి తరచుగా స్త్రీనిధి, బ్యాంకు లింకేజి రుణాలు, భీమాపథకాలు, సంక్షేమపథకాలు, పుస్తక నిర్వాహణ, వివిధ రకాల సర్వేలపై సమావేశాలు నిర్వహిస్తుంటారు. స్త్రీశక్తి భవన నిర్మాణ పనులు పూర్తయితే స్వశక్తిసంఘాల మహిళలకు, ఐకేపి సిబ్బందికి మొదటి అంతస్తులో కార్యాలయం, సమావేశ మందిరం వినియోగంలోకి వచ్చి వసతులు సమకూరుతాయి. రెండో అంతస్తులో జాతీయఉపాధిహామీ పథకం సిబ్బందికి కార్యాలయాలను ఏర్పాటు చేయనుండటంతో ఎన్నో ఏళ్లుగా మండలపరిషత్ కార్యాలయంలోని ఓ గదిలో నిర్వహిస్తున్న జాతీయ ఉపాధిహామీ పథకం కార్యాలయానికి సొంతభవనం సమకూరినట్లు అవుతుంది.

పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు

పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్



గుత్తేదారు పనులను మధ్యలో వదిలేయడంవలన స్త్రీశక్తి భవన నిర్మాణపనులు ఆలస్యమవుతున్నాయి. స్త్రీశక్తి భవన నిర్మాణపనులు చివరి దశకు చేరుకున్నాయి. రెండో అంతస్తులోని ఉపాధిహామీ పథకం కార్యాలయ పనులు నెలరోజుల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాము.

భవన నిర్మాణం త్వరిత గతిన ఊర్తి చేయాలి..

ఏపీవో కొంరయ్య



ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ కార్యాలయం కొనసాగుతుంది. ఒకే గదిలో అన్ని పనులు చేయడానికి ఇబ్బందిగా ఉంది. నూతన భవనం పూర్లయితే మా సమస్యలు తీరతాయి. త్వరిత గతిన నిర్మాణ పనులు పూర్తి చేసి భవనాన్ని కార్యాలయానికి అప్పగించాలి.

మూడో రోజుకు చేరిన ఉద్యోగుల సమ్మె

జగిత్యాల అర్బన్ : సమస్యల పరిష్కరం కోసం గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు శుక్రవారంతో మూడవ రోజుకు చేరింది. జగిత్యాలలోని హెడ్ పోస్టాఫీసు ఎదుట గ్రామీణ ఉద్యోగులంతా బైఠాయించి మూడో రోజు దర్నా కొనసాగించారు. కార్యక్రమంలో సర్కిట్ ప్రెసిడెంట్ మంద ఆంజనేయులు, డివిజన్ సెక్రటరీ దాసరి కృష్ణ, డివిజన్ సహాయ సెక్రటరీ భూక్య రాజ్యనాయక్, కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మహేష్, కాంతయ్య, నవత, రమ పాల్గొన్నారు.

గొర్రెలను అమ్ముకోవడం అవాస్తవం

జగిత్యాల రూరల్ : గొర్రెల పంపిణీలో భాగంగా మోతె గ్రామానికి 41యూనిట్ల గొర్రెలను మంజూరు చేసిన మాట వాస్తవమేనని కొంత మంది గిట్టనివారు గొర్రెలు అమ్ముకున్నారని గురువారం మాపై కలెక్ట రేకు కార్యాలయంలో ఫిర్యాదు చేశారని ఇది పూర్తిగా అవాస్తవమని గొర్రెల కాపరుల సంఘం సభ్యులు కలెక్టర్‌కు విన్నవించారు. కావున విచారణ చేపట్టి గొర్రెలు అమ్ముకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోగలరని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రాయమల్లు, లింగయ్య, రాములు, గంగాధర్, మల్లయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యలో ప్రవేశాలు

రాయికల్: 2017-18 విద్యాసంవత్సరంలో సార్వత్రిక విద్యాపీఠం వారు నిర్వహించే పదో తరగతి, ఇంటర్‌లలో ప్రవేశాలు పొందాలనే అభ్యర్థులు సెప్టెంబర్ 9వరకు ప్రవేశాలు పొందవచ్చని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయికల్ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మీనర్సయ్య తెలిపారు. తగిన ధృవీకరణ పత్రాలతో అభ్యర్థులు నేరుగా మీసేవా, టీఎస్ ఆన్‌లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకుని ప్రవేశ రుసుము మీసేవా కార్యలయాల్లో చెల్లించాలని తెలిపారు. ఫెయిల్ అయిన అభ్యర్థులు అక్టోబర్‌లో జరిగే సప్లమెంటరీ పరీక్షలకు 21వరకు పరీక్షా రుసుము చెల్లించాలని ఆయన వివరించారు.

పాపన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రచురించాలి

● జగిత్యాల కోర్టు అడిషనల్ జడ్జి కాసారపు మల్లేశం గౌడ్



వేడుకల్లో పాల్గొన్న జడ్జి మల్లేశం గౌడ్

జగిత్యాల టౌన్ : సర్వాయి పాపన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రచురించేలా ప్రభుత్వం చొరవ చూపాలని జగిత్యాల కోర్టు అడిషనల్ జడ్జి కాసారపు మల్లేశం గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాణి కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్జి హాజరై సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొఘలుల అరాచకాలపై విసిగి వేసారి, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం సాహసోపేతంగా ఉద్యమించిన నాయకుడు పాపన్న అని పేర్కొన్నారు. అనంతరం గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాజుల నాగరాజు, చింతల గంగాధర్, సిరిపురం నిరంజన్, బొట్ల నాగరాజు, లవంగ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జగిత్యాల గౌడ యువజన సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి బాలాజీ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాజేష్ గౌడ్, భూమయ్య గౌడ్, కొత్తకొండ వేణు, దుర్గపు శ్రీనివాస్, కొత్తకొండ రాజేష్, బైరి శ్రీకాంత్, భోనగాని నరేష్, గొల్లపల్లి జీవన్, రంగు ప్రభాకర్, పొన్నం రాము తదితరులు పాల్గొన్నారు. టీబీసీ జేఏసీ ఆధ్వర్యంలో బ్రాహ్మణవాడలో ఉన్న సంఘం జిల్లా శాఖ కార్యాలయంలో పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హరి అశోక్ కుమార్, సింగం భాస్కర్, బండారి విజయ్, కొండ లక్ష్మణ్, రాజగోపాలచారి, నాగరాజు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలే పిల్లల తొలి విద్యాలయాలు

జగిత్యాల రూరల్ : అంగన్‌వాడి కేంద్రాలే పిల్లల తొలి విద్యాలయాలు అని జగిత్యాల వైస్ ఎంపీపీ గంగం మహేష్ అన్నారు. ఆయన మంగళవారం పెరుకపల్లి అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రౌతు గంగాధర్, ఉపసర్పంచ్ భోగ సతీష్, అంగన్‌వాడి టీచర్ నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

మేడిపల్లి: మండల గౌడ సంఘం అధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని మేడిపల్లి ఎల్లమ్మ దేవాలయంలో జరుపుకున్నారు. అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బొంగోనిరాజాగౌడ్, గంగధర్ గౌడ్, శంకర్‌గౌడ్, రవిగౌడ్, భూమేష్‌గౌడ్, శ్రీనుగౌడ్, మల్లేష్‌గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్‌లో..

మండల కేంద్రంలో శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతిని గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గౌడ



సారంగాపూర్‌లో జయంతిలో పాల్గొన్న నేతలు

సంఘం మండల అధ్యక్షు డు ప్రసాద్ గౌడ్, సర్పంచ్ శేఖర్ గౌడ్, ఎంపీటీసీ చెట్ల శ్రీనివాస్, గోపాలకిషన్, సత్తయ్య, శ్రీనివాస్, తిరుమలశ్రీనివాస్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా లోకమాత పోచమ్మతల్లి వార్షికోత్సవం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న తహసీల్దార్

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని పురాణిపేటలోని శ్రీలోకమాత పోచమ్మతల్లి 55వ వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా అర్బన్ తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి విశేషార్చనతో పాటు భోగములు, అఖండభజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గాజుల రాజేందర్, హరి అశోక్ కుమార్, రాజేందర్‌రావు, తుమ్మనపల్లి చంద్రయ్య, కత్రోజు వెంకటస్వామి, రేపల్లె హరిక్రిష్ణ, ప్రవీణ్ కుమార్, డాక్టర్ రాజగోపాలచారి, మనోహర్, విద్యాసాగర్, రాఘవచారి, చంద్రప్రకాశ్, గంగాధర్, మల్లిఖార్జున్, సుగు ణాకర్, సదాశివ్, చిన్న శంకరయ్య, లక్ష్మీనారాయణ, చంద్రయ్య పాల్గొన్నారు.

శాకాంబరి రూపంలో అమ్మవారు

జగిత్యాల టౌన్: పట్టణంలోని అరవింద్ నగర్‌లో ఉన్న ఆభయాంజనేయస్వామి ఆలయంలో ఉన్న అమ్మవారు శుక్రవారం శాఖాంభరి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో ఆలయ నిర్వాహకులు అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. కార్యక్రమంలో నిర్వహకులు బట్టు సుధాకర్, కొత్త మోహన్, గుడికందుల శ్రీనివాస్, పద్మజ శ్రీనివాస్, రాంప్ర సాద్‌శర్మ, ముసిపట్ల లక్ష్మీనారాయణ, భక్తులు పాల్గొన్నారు.



శాకాంబరి రూపంలో అమ్మవారు

హరితదళ సమావేశం

సారంగాపూర్: మండల కేంద్రంలోని శుక్రవారం హరితదళ స మావేశాన్ని ఏర్పాటు చేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించేందుకు హరితదళం ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందించారు. కార్యక్రమంలో సర్పంచ్ జయ, వైస్ ఎంపీపీ రాంచందర్ రెడ్డి, ఏపీఎం గంగాధర్, ఫీల్ట్ అసిస్టెంట్ గంగాధర్, శ్రీలత, ఆశావర్కర్, సాక్షరభారత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షం

బీర్‌పూర్: మండలంవ్యాప్తంగా శుక్రవారం భారీ వర్షం కురిసింది. కురిసిన వర్షం పంటలకు ఎంతగానో ఉపశమనం ఇస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో 2.8 మిల్లిమీటర్ల వర్షపాతంతో వాడిపోయిన మొక్కజొన్న, పంట పొలాలు వర్షపునీటితో నిండి పోయాయి.

తట్టు వ్యాధి నివారణ టీకాలు

బీర్‌పూర్: మండలంలోని నర్సింహునిపల్లి, తుంగూర్ గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలను వేశారు. ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, విద్యార్థులకు టీకాలు వేసి గ్రామాల్లోని చిన్నారులను గుర్తించి టీకాలు ఇచ్చారు. కార్య క్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ అనిల్, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలపై పాఠశాలల తనిఖీ

బీర్‌పూర్: పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పనితీరును గురించి మానిటరింగ్ బృంధం శుక్రవారం పాఠశాలలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎంఈవో కాంతయ్యతో ఏర్పాటు చేసిన మానిటరింగ్ బృందం మంగేళ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో మానిటరింగ్ అధికారులు, సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనీస వేతనం 18వేలు ఇవ్వాలి

రాయికల్: తపాలా శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని శుక్రవారం గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చెంగలి గంగాధర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు యాదుల్, కిషన్, శ్రీనివాస్, అన్వర్, చక్రపాణి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

'ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి'



డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందిస్తున్న చెట్‌పల్లి లక్ష్మణ్

కోరుట్ల: పట్టణంలో నిబంధనలు అతిక్రమిస్తూ నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధా న కార్యదర్శి చెట్‌పల్లి లక్ష్మణ్ డీఎంహెచ్‌వో సుగంధినికి వినతిపత్రం సమర్పించారు. జిల్లా కేంద్రంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ సుగంధినికి పలు సమస్యలను వివరించారు. కోరుట పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అంబారిపేట పాఠశాలకు నగదు ప్రోత్సాహం

కథలాపూర్: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 14 పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ కింద ఎంపిక చేయగా మండలంలోని అంబా రిపేట పాఠశాలకు రూ. 50 వేలు ప్రోత్సాహకం లభించనుంది. జాతీయ మానవ వనరుల అభివృద్ధి శాఖ సెప్టెంబర్ ఒకటిన ఢిల్లీలోని బాల భవన్‌లో ఈ అవార్డు మంత్రి చేతుల మీదుగా అందుకోనున్నామని హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్ తెలిపారు.

ఎన్‌ఐఓఎస్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

కథలాపూర్: నేషనల్ ఓపెన్ స్కూల్ పరీక్షలు ఈ నెల 20న నిర్వహిస్తున్న నేపథ్యంలో పకడ్బంధీగా కొనసాగించాలని ఎంపీడీఓ భూమూశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కోఆర్డినేటర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. 180 మంది అభ్యాసకులను అక్షరాసుయలను చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల కోఆర్డిటర్ మురళీ, సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

పోతారం పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సినేషన్

కథలాపూర్: మండలంలోని పోతారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అంఆరిఏట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో తట్టు, రూబుల్లా వ్యాక్సినేషన్ టీకాలు వేశారు. రెండు రోగాలకు ఒకే టీకా వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మసూద్ అలీ, సూపర్‌వైజర్, ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

కథలాపూర్: మండలంలోని సిరికొండలో శుక్రవారం నిర్వహించిన వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య సిబ్బంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, ఇతరత్రా వ్యాధులకు సంబంధించి మందులు అందించారు.

ఎంపీడీఓ సంతోష్‌కు సన్మానం

కోరుట్లరూరల్: ఇటీవల ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అందుకున్న ఎంపీడీఓ గంగుల సంతోష్‌ను శుక్రవారం పలువురు నాయకులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి



మీసేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ జంగ స్వామి

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బండలింగాపూర్ సర్పంచ్ జంగ గంగస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో మీసేవా కేంద్రం పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

● పట్టించుకోని అధికారులు... ● భయాందోళనలో కాలనీ వాసులు



శ్రీకృష్ణ ఆలయం సమీపంలో కంచెలేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



ముత్యాలవాడలో...



వెంకటేశ్వర ఆలయం సమీపంలో...

కోరుట్ల: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. సంబంధిత అధికారులు పట్టించుకోకపోడంతో కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయం ప్రాంతంలో, హజీపుర్, ముత్యాలవాడ, వెంకటేశ్వర దేవాలయం సమీపంతో పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మార్లకు కంచెలు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఆయా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణగా కంచెలను ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

● జడ్పీ సీఈవో పద్మజ

కోరుట్లరూరల్: ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జడ్పీ సీఈఓ పద్మజ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆమే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను నీరు పోశారు. ఈ సందర్భంగా పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కకు నీరు పోస్తున్న జడ్పీ సీఈవో పద్మజ

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి



అయిలాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

కోరుట్ల రూరల్: మండలంలోని అయిలాపూర్, మాధాపూర్, పైడిమడుగు తదితర గ్రామాల్లో సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను గీత కార్మిక సంఘ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పాపన్న తాడిత, పీడిత ప్రజల కోసం తన తుదిశ్వాస దాకా పోరాటం చేశారని గుర్తు చేశారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల గీత కార్మికులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

● కథలాపూర్ మండలంలో...

మండలంలోని సిరికొడలో సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు శుక్రవారం గౌడ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాటాలు చేసిన యోధుడని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు జలెందర్ గౌడ్, నవీన్‌గౌడ్, వైస్ ఎంపీపీ లింబాద్రి, యువకులు పాల్గొన్నారు.

బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా ప్రేమ్

కోరుట్ల: జిల్లా బీజేపీ దళిత మోర్చ జిల్లా కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన చిట్యాల ప్రేమ్‌కుమార్‌ను నియామకం చేసిన ట్లు జిల్లా అధ్యక్షుడు మకిలి ఇజ్రాయిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ప్రేమ్ కుమార్ స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. తన నియా మకం పట్ల సహకరించిన నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందూరి సత్యం, సదబత్తుల వేణు, బా జోజి భాస్కర్, సాడిగె మహేశ్, మాడవేని నరేశ్, గిన్నెల శ్రీకాం త్, గుజ్జుల అజయ్, తెడ్డు ఆనంద్, గొనెపల్లి శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



నియామక పత్రం అందిస్తున్న నాయకులు

ఇంటర్వ్యూ



అన్ని వర్గాల కృషితో మహిళా సాధికారత సాధ్యం

అడ్లూరి వాణిరెడ్డి,
మున్సిపల్ కమిషనర్, కోరుట్ల

ప్ర: ప్రస్తుతం మహిళలకు సమాజంలో ఎటువంటి అవకాశాలు లభిస్తున్నాయి?

జ: గతంలో కంటే మహిళల రాణింపు మెరుగైంది. అన్ని రంగాల్లో మహిళలు పురుషులకంటే పైచేయిగా నిలుస్తున్నారు. ఉద్యోగ, ఉపాధి, విద్యారంగాల్లో మహిళలకు అవకాశాలు లభిస్తున్నాయి.

ప్ర: మున్సిపల్ కమిషనర్‌గా ప్రధానంగా మీ లక్ష్యం ఏమిటి?

జ: కోరుట్ల మున్సిపల్‌ను రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనుకుంటు న్నాను. ఇదే సమయంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా సాధ్యమైనంత సహ కారాలను అందించడానికి కృషి చేయాలను కుంటున్నాను. కౌన్సిల్‌లో ఉన్న మహిళా సభ్యుల సహకారంతో సమగ్రాభివృద్ధి సాధిస్తాను.

ప్ర: మహిళా మున్సిపల్ కమిషనర్ మీరు ఎలా ఫీలు అవుతున్నారు?

జ: మున్సిపల్ పరిపాలనలో కీలకమైన కమిషనర్ ఉద్యోగాన్ని నిర్వర్తిస్తుండడం సంతోషంగా ఉంది. ఉద్యోగ నిర్వహణలో అటు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, ఇటు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది సహకారం సంపూర్ణంగా లభిస్తుంది.

– కోరుట్ల

ఆంధ్రజ్యోతి
6
జగిత్యాల
శనివారం 19 ఆగస్టు 2017
జగిత్యాల, జగిత్యాల రూరల్, రాయికల్, సారంగాపూర్, బీర్‌పూర్,మేడిపల్లి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీవో నరేందర్

సామూహిక సెలవు పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల అర్బన్: తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న జరిగే సామూహిక దీక్ష పోస్టర్‌ను శుక్రవారం ఆర్డీవో నరేందర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. టీఎస్ సీపీఎస్ ఈఏ జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడారు. కార్యక్రమంలో రవి, సుధాకర్ రెడ్డి, నరేందర్, వంశీ, శ్రీను, శంకర్, విజయ్, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌కు సన్మానం


శ్రీధర్‌ను సన్మానిస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జగిత్యాల ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌కు ప్రథమస్థానం దక్కింది. శుక్రవారం జిల్లా కేంద్రంలో టీఎన్జీవో భవన్‌లో కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుమతి పొందనున్న ఫొటోగ్రాఫర్ పిట్టల శ్రీధర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. తన కెమెరాతో ప్రాచీన కట్టడాలను చిత్రీకరించి జగిత్యాల జిల్లాకు పేరుతెచ్చేలా బహుమతి పొందటం జిల్లాకే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో గుండేటి రాజు, గాజుల రాజేందర్, బండ శంకర్, బాలె శంకర్, రేగొండ నరేష్, వొల్లం మల్లేశం, గాజుల నగేష్, కొండ ప్రసాద్, వెన్న సురేష్ పాల్గొన్నారు.

హరితహారంతోనే పచ్చదనం

జగిత్యాల టౌన్: హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటితే అవి చెట్లుగా ఎదుగుతేనే పరిసరాల పచ్చదనంగా మారుతాయ డిప్యూటీ కలెక్టర్ శ్యాంప్రకాశ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఉద్యోగుల ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో మహేశ్వర్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

రాయికల్: గ్రామీణులు మారుతున్న కాలానికి అను గుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఎంఈవో శ్యాంసుందరాచారి అన్నారు. అల్లీపూర్ గ్రామంలో శుక్రవారం డిజిటల్ అభియాన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో సర్పంచ్ శోభారాణి శేఖర్, ఎంపిటీసీ గంగారెడ్డి, గ్రామీణబ్యాంకు మేనేజర్ నరేష్, జిల్లాకోఆర్డినేటర్ సతీష్, రవీందర్ రావు పాల్గొన్నారు.

వేయి కోట్లతో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల టౌన్ : ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వేయికోట్లతో ప్రత్యేక వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పాల్తెపు శంకర్ డిమాండ్ చేశారు.

జగిత్యాల

అదనపు జిల్లా జడ్జి సస్పెన్షన్

కరీంనగర్ లీగల్: జగిత్యాల రెండో అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రంజన్‌కుమార్‌ను విధుల నుంచి తొలగిస్తూ శుక్రవారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. గతంలో కరీంనగర్ సబ్ జడ్జిగా బాధ్యతలు నిర్వర్తించిన రంజన్‌కుమార్ అదనపు జిల్లా జడ్జిగా జగిత్యాలకు పదోన్నతిపై బదిలీ అయ్యారు. జగిత్యాలలో ఆయన బాధ్యతలు చేపట్టి నుంచి అవినీతి ఆరోపణలపై ఫిర్యాదులు హైకోర్టుకు వెళ్లినట్లు సమాచారం. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా జడ్జి జగిత్యాల న్యాయవాదుల తోపాటు ఇతరుల స్టేట్‌మెంట్లు రికార్డు చేసి హైకోర్టుకు పంపినట్లు సమాచారం. రంజన్ కుమార్‌పై ఆరోపణలను సీరియస్‌గా తీసుకున్న హైకోర్టు అతడిపై సస్పెన్షన్‌తోపాటు ఆయన బాధ్యతలను కరీంనగర్ మూడో అదనపు జిల్లా జడ్జికి అప్పజెప్పినట్లు తెలిసింది.

మహిళలే పెట్రోల్ బంక్ నిర్వాహకులు

● జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్‌గా గుర్తింపు ● ఆదర్శంగా నిలుస్తున్న అతివలు



మహిళలు నిర్వహించే పెట్రోల్ బంక్ ఇదే


పెట్రోల్ పోస్తున్న యువతులు

జగిత్యాల టౌన్ : ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యక్తి ఒక వాహనం కలిగి ఉండటం తప్పనిసరి. నిత్యం వాహనాల్లో పెట్రోల్, డీజిల్ పోసుకుని తమ ప్రయాణాలను కొనసాగిస్తుంటారు. దీంతో పెట్రోల్ బంక్‌ల సంఖ్య ఈ మధ్య కాలంలో ఎక్కువగా పెరిగింది. పెట్రోల్ అయిపోగానే ప్రతి వ్యక్తి బంక్‌కు వెళ్లి పెట్రోల్ పోయించుకోవడం సహజం. ఏ పెట్రోల్ బంక్‌లోనైనా పెట్రోల్ పోయడం, డబ్బులు తీసుకోవడం, బంక్‌ను నిర్వహించడం పురుషులే కనిపిస్తారు. పురుషులకు దీటుగా మహిళలు ఇప్పటికే అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని మహిళలు మరో అడుగు ముందుకు వేసి ఇప్పుడు ఏకంగా ఒక పెట్రోల్ బంక్‌నే నిర్వహిస్తున్నారు. పెట్రోల్ పోస్తూ, డబ్బులు తీసుకుంటూ ఔరా అనిపిస్తున్నారు. దీంతో ఆ పెట్రోల్ బంక్‌కు మహిళా పెట్రోల్ బంక్‌గా మంచి గుర్తింపు వచ్చింది. దీంతో ఈ మహిళలు తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

పొలాసలో..

జగిత్యాల రూరల్ మండలంలోని ప్రొఫెసర్ జయశంకర్ పొలాస వ్యవసాయ పరిశోధనా స్థానం వద్ద ఇటీవల ఓ వ్యాపారి పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేశాడు. జగిత్యాల-ధర్మపురి ప్రధాన రహదారిలో ఈ పెట్రోల్ బంక్ ఉండటంతో నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే పురుషులకు దీటుగా ఈ పెట్రోల్ బంక్‌లో మహిళలే అన్నీ పనులు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. జిల్లా కేంద్రానికి చెందిన సిరిపురం శాలిని, సరస్వతి, జగిత్యాల రూరల్ మండలం జాబి తాపూర్ గ్రామానికి చెందిన పల్లం సంధ్య, తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన గంగిపెల్లి మానసలు ఉన్నత చదువులు చదువుకుం టూనే మరోవైపు పెట్రోల్ బంక్‌లో పని చేస్తూ రాణిస్తూ తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. దీంతో జిల్లాలోనే ఏకైక మహిళా పెట్రోల్ బంక్‌గా పొలాసలో ఉన్న పెట్రోల్ బంక్‌కు గుర్తింపు తెచ్చి పెట్టింది. వినియోగదారులు సైతం ఈ పెట్రోల్ బంక్‌కు వెళ్తూ మహిళలు పని చేస్తున్నారంటూ మెచ్చుకుంటున్నారు.

పని చేయడం అలవాటైంది..



పల్లం సంధ్య, గ్రా.జాబితాపూర్, మం.జగిత్యాల

పురుషులకు దీటుగా పని చేయాలన్నదే నా లక్ష్యం. అందుకే పెట్రోల్ బంక్‌లో పంపు ఆపరేటర్‌గా పని చేస్తున్నాను. నెలకు రూ.6 వేల వేతనాన్ని పొందుతున్నాను. పని చేయడం అలవాటైంది. తోటి స్నేహితుల అండతో రాణిస్తున్నందుకు ఆనందంగా ఉంది.

చదువుతూనే పని చేస్తున్నాను..



గంగిపెల్లి మానస, గ్రా.తక్కళ్లపెల్లి, మం.జగిత్యాల

పదో తరగతి పాసయ్యాను. ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకునేందుకు పెట్రోల్ బంక్‌లో పని చేసేందుకు విధుల్లో చేరాను. క్యాషియర్‌గా ఉద్యోగం చేస్తూనే ఖాళీ సమయంలో ఇంటర్ విద్యను చదువుతున్నాను. మహిళలను ఆదరించి పెట్రోల్ బంక్ నిర్వహణను ఏర్పాటు చేయడం అభినందనీయం.

బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుంచి ఉపసంహరించాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల క్రిష్ణ


సమావేశంలో మాట్లాడుతున్న వనమాల క్రిష్ణ

జగిత్యాల టౌన్ : బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుంచి ఉపసంహరించి, బీడీ కార్మికులందరికి 5వేల జీవనభృతిని ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల క్రిష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాయల్ ఫంక్షన్‌హాల్‌లో బీడీ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, బీఎంఎస్, ఏఐఎఫ్‌టీయూ, టీఆర్ఎస్‌కెవి, ఐఎన్‌టీయూసీ, సీటీబీడబ్ల్యూ సంఘాల ప్రతినిధులు, పెద్ద ఎత్తున కార్మికులు సమావేశంలో పాల్గొని సుదీర్ఘంగా చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా వనమాల క్రిష్ణ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు మల్లేశం, బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్, నాయకులు అనసూయ, నర్సయ్య, అమృత, మోయినొద్దీన్, గంగాధర్, మౌలానా, గంగాధర్, విజయ్, లక్ష్మీ, స్వామి, అమృత, నరేందర్ పాల్గొన్నారు.

వివాదాస్పదంగా మారిన వెంట్రుకల కత్తిరింపు

ధర్మపురి: ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వెంట్రుకలు కత్తిరించిన సంఘటన వివాదాస్పదంగా మారింది. కళాశాలకు చెందిన క్రమశిక్షణ కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, సెల్ ఫోన్లతో కలిగే అనర్థాలపై వివరించారు. పెరిగిన జుట్టుతో కళాశాలకు రాకూడదని సూచించారు. విద్యార్థులు పాటించకపోవడంతో సుమారు 37 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తల్లిదండ్రుల విజ్ఞప్తితో సెల్‌ఫోన్లు అందజేశారు. జుట్టు విషయంలో విద్యార్థుల్లో మార్పు రాకపోవడంతో ఈ నెల 17న కళాశాల తరగతుల్లో ఉన్న సుమారు 10మంది విద్యార్థులను బయటకు పిలిపించిన లెక్చరర్లు విద్యార్థుల జుట్టు కత్తిరించారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌తో మాట్లాడిన విద్యార్థి నేతలు

లెక్చరర్లు విద్యార్థుల వెంట్రుకలు కత్తిరించిన సంఘటన గురించి విద్యార్థి సంఘాల నేతలు శుక్రవారం కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీవాణితో మాట్లాడారు. బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, ఏబీవీపీ మండల కన్వీనర్ దివిటి శ్రీధర్, యువజన విభాగం అధ్యక్షుడు బోగ రమేష్ బాధిత విద్యార్థులను వెంట తీసుకెళ్లి ప్రిన్సిపాల్‌కు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీవాణి మాట్లాడుతూ కొంతమంది విద్యార్థుల ప్రవర్తనలో మార్పు కోసం చెబితే పట్టించుకోవటం లేదని, టీసీల కోసం ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. లెక్చరర్లు విద్యార్థుల జుట్టు కత్తిరించలేదని స్పష్టం చేశారు. ఉన్నతాధికారులు కళాశాల ప్రిన్సిపాల్ ముద్దం మనోహర్‌ను సంఘటన గురించి ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

జగిత్యాల డీఎస్పీ విచారణ

సంఘటన గురించి జగిత్యాల డీఎస్పీ కరుణాకర్ శుక్రవారం సాయంత్రం ధర్మపురి సీఐ శ్రీనివాస్‌తో కలిసి విచారణ జరిపారు. కళాశాలకు చెందిన కాళ్ల రామన్న, కాళ్ల వంశీ, ముక్కెర శేఖర్, గడ్డి బన్నిని స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయానికి పిలిపించి జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొందరు విద్యార్థులు జరిగిన సంఘ టన గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి, లెక్చరర్స్ శ్రీనివాస్, వెంకటరెడ్డి నుంచి వివరాలు సేకరించారు. విద్యార్థులు క్రమశిక్షణ లోపిస్తే తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, సక్రమంగా విద్యా బోధన చేయాలని సూచించినట్లు తెలుస్తోంది.

కళాశాల క్రీడా పోటీల షెడ్యూల్ విడుదల

జగిత్యాల అర్బన్ : కళాశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 2017-18 సంవత్సరానికి క్రీడా పోటీల షెడ్యూల్‌ను డీఐఈవో సుహాసి ని ఆదేశాల మేరకు జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శి మధుజాన్సన్ శుక్రవారం విడుదల చేశారు. ఎస్‌జీఎఫ్ అండర్-19 జూనియర్ కాలేజెస్ క్రీడా సమ్మేళ్య కార్యదర్శిగా ఎస్‌కెఎన్ఆర్ కళాశాలలో పనిచేస్తున్న మధుజాన్సన్‌ను నియ మిస్తూ డీఐఈవో సుహాసిని ఉత్తర్వులు జారీ చేశారు.

ధర్మపురి క్షేత్రంలో శ్రావణ పూజలు

ధర్మపురి: శ్రావణ మాసం పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలో ఆఖరి శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. సంతోషీమాత, మహాలక్ష్మి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు.

గుట్టలను హరితకొండలుగా తీర్చిదిద్దాలి: కలెక్టర్ శరత్

పెగడపల్లి: చెట్లు లేక బోడకొండలుగా ఉన్న గుట్టలన్నింటిని హరితహారంలో మొక్కలు నాటి హరితకొండలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. మండలంలోని దోమలకుంట శివారులోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువ పక్కన శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ శరత్ పాల్గొని మొక్కలు నాటారు. దోమలకుంటతో పాటు నామాపూర్, రాంభద్రునిపల్లి తదితర గ్రామాల్లో పెద్ద పెద్ద గుట్టలు, కొండలున్నా చెట్లు లేక బోడ కొండలుగా కనిపిస్తున్నాయని వీటన్నింటికి మొక్కలు నాటి హరితకొండలుగా తీర్చిదిద్దాలని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని కోరారు. మూడో విడత హరితహారంలో 132 లక్షలకు ఇప్పటి వరకు 75లక్షలు నాటామని, మిగతావి వారం పదిరోజుల్లో నాటి లక్ష్యం అధిగమిస్తామన్నారు.

ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ఎంపీడీవోలతో పాటు అటవీ, అబ్కారీ, విద్యాశాఖ, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, వ్యవసాయ శాఖల అధికారులందరు హరితలక్ష్యాన్ని సాధించాలన్నారు. గుంతలు తవ్విన కూలీలందరికి పక్షం రోజుల్లో కూలీ చెల్లించాలన్నారు. చెట్లు ఉంటేనే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, ఇందుకు జూన్ నెల నుంచి ఇప్పటి వరకు సారంగాపూర్ మండలంలో కురుస్తున్న వర్షాలే నిదర్శనమన్నారు. అడవి జంతువులు గ్రామాల్లోకి రాకుండా ప్రతి ఒక్కరు హరిత లక్ష్యంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. కస్తూర్బా పాఠశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో నరేందర్, డీఆర్డీవో పీడీ అరుణశ్రీ, ఎస్సై వెంకటరెడ్డి, ఈవోపీఆర్డీ జయశీల, ఏపీవో వేణు, ఏపీఎం సమత, ఎంఆర్వో అంజ నేయులు, సర్పంచి బండారు మణెమ్మశ్రీనివాస్, ఎంపీటీసీ బాలుసాని నిహారికశ్రీనివాస్, కార్యదర్శి గంగాసింగ్, వీఆర్వో బషీర్ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల కోసం ఆందోళన కొనసాగిస్తాం

● ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం ● మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం కేసీఆర్ తాను ఇచ్చిన హామీని అమలు చేస్తూ కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు ఈ జిల్లాకు మెడికల్ కళాశాల కావాలో వద్దో స్పష్టం చేయాలని, ఈ కళాశాల అవసరం ఉందో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం ఇచ్చిన హామీని మూడు సంవత్సరాలైనా అమలు చేయకపోవడంతో తాను ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నానని, ఐదు రోజుల నిరాహార దీక్ష తర్వాత మొండి వైఖరితో ప్రభుత్వం బలవంతంగా ఆసుపత్రికి తరలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చేసిన సూచన మేరకు దీక్షను విరమించానని ఇందుకు సహకరించిన అందరికి కృతజ్ఞతలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల్లో ఇక్కడ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయకపోతే ఆందోళన చేపడతామని ఆయన అన్నారు. సంతకాల సేకరణ, ఉత్తరాలు రాయడంలాంటి అనేక రకాల ఉద్యమ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని ఆయన చెప్పారు. మూడు సంవత్సరాలక్రితం సీఎం ఇచ్చినహామీని అమలు చేయాలని కోరుతున్నామే తప్ప కొత్త డిమాండేమీ ప్రభుత్వం ముందు ఉంచలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఇక్కడ మెడికల్ కళాశాల స్థాపించడానికి ఫిజుబిలిటీ లేదని నివేదిక ఇచ్చారని పేర్కొంటున్న ప్రభుత్వం ఆ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. 24 గంటల కరెంట్ వద్దని దేశమంతా తెలిసేలా ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లేలా రోడ్డెక్కమని ప్రజలకు సూచిస్తున్న మంత్రి కేటీఆర్‌కు తాను ఐదు రోజులు నిరాహార దీక్ష చేస్తే కనిపించలేదా ఆ దీక్షను బలవంతంగా ఎత్తేయడంతోపాటు దీక్షకు మద్దతుగా వస్తే అణిచివేస్తామని విద్యార్థులను బెదిరించిన విషయం తెలియలేదా అని ప్రశ్నించారు. ఒకవైపు కరెంట్ వద్దని ప్రజలను రోడ్డెక్కమంటూ, మరోవైపు నిరాహార దీక్షను భగ్నంచేసి అణిచివేసే ద్వంద వైఖరి ఏమిటని ఆయన మంత్రిని ప్రశ్నించారు. మీరు చెబుతున్న విధంగా మేం కూడా రోడ్డెక్కి మీ కారు అద్దాలు పగలగొడితే అప్పుడు మీకు తెలిసి స్పందిస్తారా అని ప్రభాకర్ ప్రశ్నించారు.

ప్రభుత్వం వెంటనే మెడికల్ కళాశాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులివ్వాలని, లేని పక్షంలో ఏ పోరాటానికైనా వెనుకాడమని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డి శంకర్, ఆకుల ప్రకాశ్, వొంటెల రత్నాకర్, కర్ర రాజశేఖర్, ఎలగందుల మునీందర్, బుచ్చిరెడ్డి, పొన్నం సత్యం, మధు, గుగ్గిళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

సారంగాపూర్: ఒంటరితనం తట్టుకోలేక మనస్తాపం చెంది మండల కేంద్రానికి చెందిన చెట్లపల్లి ఎల్లయ్య(70) అనే వృద్ధుడు శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎల్లయ్య భార్య చాలా ఏళ్ల క్రితం మృతి చెందింది. ఎల్లయ్యకు ముగ్గురు కొడుకులున్నారు. వారికి పెళ్లిళ్లు చేశాడు. భార్య చనిపోయినప్పటి నుంచి ఒంటరి జీవితం గడుపుతున్నాడు. శుక్రవారం ఉదయం ఇంట్లో కనిపించకపోవడంతో కొడుకులు గాలించారు. తన పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకుని మృతి చెంది కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలాన్ని ఎస్సై రణధీర్ కుమార్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు, జరిమాన

పెద్దపల్లి టౌన్: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో వ్యక్తికి శుక్రవారం జూనియర్ సివిల్‌జడ్జి రాజేందర్ పదిరోజుల జైలు శిక్ష, రూ.500 జరిమాన విధించారు. పదిరోజుల క్రితం కమాన్‌చౌరస్తాలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా వెస్ట్‌గోదావరిజిల్లా పాలకొల్లు నుంచి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి కొబ్బరి కాయల లోడ్‌తో వెళ్తున్న లారీని పోలీసులు ఆపారు. డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోవడంతో బస్టాండ్ వద్ద ఉన్న పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడ ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్ లారీని ఆపే ప్రయత్నం చేసినా అక్కడా తప్పించుకున్నాడు. ఎస్ఐ లారీని వెంబడించి బందంపల్లి వద్ద లారీని పట్టుకున్నారు. డ్రైవర్, క్లీనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు చిత్తుగా మద్యం తాగి ఉన్నట్టు గుర్తించారు. వాహనం నడుపుతున్న వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్‌కూడా లేదు. దీంతో పైడిపాటి దుర్గారావుకు జడ్జి జైలుశిక్ష, జరిమాన విధించారు.

ఎల్లమ్మ దేవాలయంలో చోరీ

బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

ఓదెల: మండలంలోని పొత్కపల్లి ఎల్లమ్మ దేవాలయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయం తాళం, హుండీని ధ్వంసం చేసి అందులో ఉన్న దాదాపు రూ.3వేలు, ఎల్లమ్మ విగ్రహంపై ఉన్న తులంన్నర బంగారు మంగళసూత్రం, 4 తులాల వెండిమట్టెలు అమ్మవారి వెండి ముక్కుపుడకను ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. ఈ మేరకు పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. చోరీ జరిగిన తీరుపై ఇన్‌చార్జి ఎస్ఐ దేవేందర్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

రేపు ఎన్ఐఓఎస్ అక్షరాస్యత పరీక్ష

కరీంనగర్ టౌన్: నేషనల్ లిటరసీ మిషన్(ఎన్ఎల్ఎం) న్యూఢిల్లీ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో 15వ రౌండ్ ఎన్ఐఓఎస్ అక్షరాస్యత పరీక్షను ఈ నెల 20న నిర్వహించనున్నట్లు జిల్లా వయోజన విద్యా ఉపసంచాలకులు ఎం జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 10 వేల లక్ష్యం కేటాయించగా ప్రస్తు అక్షరాస్యత కార్యక్రమంలో నమోదైన అభ్యాసకులందరితోపాటు గత ఐదు దశల్లో సి గ్రేడ్ వచ్చినవారిచే పరీక్ష రాయించడానికి చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని 1022 గ్రామ పంచాయతీల్లో ఈ పరీక్ష 20 ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నూతన అక్షరాస్యులు, బడి మధ్యలో మానేసినవారు, ఎన్ఐఓఎస్ పరీక్షల్లో సి గ్రేడ్ వచ్చిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళకు తీవ్రగాయాలు

కరీంనగర్ టౌన్: నగరంలోని ఐదవ డివిజన్ పరిధిలో శుక్రవారం ఓ మహిళ విద్యుదాఘాతానికి గురై తీవ్రగాయాలపాలైంది. కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆసంపల్లి అనిత (40) ఇంటిపై నిలిచిన వర్షపు నీటిని తొలగించేందుకు ఐరన్ రాడ్‌తో పైకి వెళ్లగా ప్రమాదవశాత్తు ఆ ఇంటిపై నుంచి వెళ్లిన విద్యుత్ తీగెలకు రాడ్ తగులడంతో ఆమె తీవ్రగాయాలతో కుప్పకూలింది. వెంటనే ఆమెను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమెను హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించడంతో అక్కడికి తరలించారు.

రౌడీ, అనుమానిత షీటర్ల బైండోవర్

రామడుగు: రామడుగు మండలంలోని మూడు గ్రామాలకు చెందిన ఒక రౌడీ, ముగ్గురు అనుమానిత షీటర్‌ను తహసీల్దార్ ముబీన్ అహ్మద్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ నరేష్‌రెడ్డి తెలిపారు. వన్నారంకు చెందిన రౌడీ వరాల రాములు గోపాల్ రావుపేటకు చెందిన గంగాధర వెంకటేష్, రేణికుంట గంగయ్య, వెలిచాలకు చెందిన మచ్చ కిరణ్ అనే అనుమానితులను గణేష్ నవరాత్రోత్సవాలు, బక్రీద్‌ల సందర్భంగా బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అలాగే మండలంలోని మోతె వాగు నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ నరేష్‌రెడ్డి తెలిపారు..

ఎంఆర్ వ్యాక్సిన్ వికటించి బాలికకు అస్వస్థత

● జ్వరం ఉన్నప్పుడు వ్యాక్సినేషన్ నిలిచిన మాటలు.. ● ప్రాణపాయ స్థితిలో బాలిక



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శరణ్య

మల్యాల : ఒక టీకా రెండు వ్యాధుల నయం నినాదంతో వేసిన మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వికటించింది. దీంతో ఏడవ తరగతి చదువుతున్న బాలిక తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణపాయ స్థితికి చేరుకుంది. మాటలు నిలిచిపోగా జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మల్యాల మండల కేంద్రానికి చెందిన రాపల్లి వెంకటేష్, చంద్రకళల కుమార్తె శరణ్య(12) మల్యాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతోంది. గురువారం ప్రభుత్వం 9నుంచి 17ఏళ్ల లోపు చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సినేషన్ ప్రారంభించగా మల్యాలలోని శరణ్యకు కూడా వ్యాక్సిన్‌ను వైద్య సిబ్బంది వేశారు. కాసేపటికే జ్వరం వచ్చింది. వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వలేదు. పాఠశాలలోనే బిస్కెట్ ప్యాకెట్, జ్వరం టాబ్లెట్ అందించి కాసేపు విశ్రాంతినిచ్చారు. సాయంత్రం ఇంటికి వెళ్లిన శరణ్య పరిస్థితి తీవ్రమైంది. మరునాడు ఉదయం మాటలు కూడా మాట్లాడలేని పరిస్థితికి చేరుకుంది. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన తల్లిదండ్రులు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా వారి సూచనల మేరకు జగిత్యాలలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పలు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. అయినప్పటికీ మాటలు రాకపోగా కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈవో రాఘవరెడ్డి, ఎంపీటీసీ వెంకన్నలు దగ్గరుండి వైద్య సేవలు పర్యవేక్షించారు. బాలికను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జ్వరం వచ్చిందని చెప్పింది..

శరణ్య తల్లి చంద్రకళ

పాఠశాలలో వ్యాక్సినేషన్ అనంతరం ఇంటికి వచ్చిన తరువాత జ్వరం వచ్చిందని చెప్పింది. వ్యాక్సిన్ వేశాక జ్వరం మామూలే కదా అనుకున్నాం. ఇంజక్షన్ అంటే శరణ్యకు చాలా భయం. శరణ్య పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.

వ్యాక్సిన్ వేసేటప్పుడు బాగుంది..

అరుణ్ కుమార్, వైద్యులు, పీహెచ్‌సీ మల్యాల

శరణ్యకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేటప్పుడు జ్వరం రాలేదు. తరువాత కొంచెం జ్వరం వచ్చిందని అన్నారు. సీజనల్ వైరస్ వల్ల ఆమె అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చికిత్స పొందుతుంది.

21న డీఎస్ఈ ముట్టడిని విజయవంతం చేయండి

సుభాష్‌నగర్: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న తలపెట్టిన డీఎస్ఈ ముట్టడిని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం 26559 మెమో ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం చేసిందని పేర్కొన్నారు.

342 జీవో ద్వారా అర్హులైన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదువుకునేందుకు 1977లో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అప్పటి ఐఏఎస్ శంకరన్ జీవో విడుదల చేశారని తెలిపారు. 342 జీవో ద్వారా చాలా మంది ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివి జూనియర్ లెక్చరర్లు, ప్రొఫెసర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అయ్యారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్లకు చేసి ఓర్వలేని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు తప్పుడు సమాచారంతో అప్పటి ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించి తప్పుదోవ పట్టించి 26559 మెమో తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ ప్రమోషన్లు దెబ్బతీశారని ఆరోపించారు. 26559 మెమోను రద్దు చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అనేక వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నాయని అందుకే 21న డీఎస్ఈ ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు.

మట్టి వినాయకులను పూజిద్దాం

ఉమ్మడి జిల్లాలో 17,750 మట్టి వినాయకుల పంపిణీ

జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను కాకుండా మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు తుల ఉమ అన్నారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులతో మట్టి వినాయక విగ్రహాల పంపిణీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి వినాయకులను మాత్రమే పూజించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని కోరారు. నగరాల్లో, గ్రామాల్లో సామూహికంగా జరిపే గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌ను దూరం ఉంచి మట్టి ప్రతిమలనే వాడలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా 17,750 విగ్రహాలను తెప్పిస్తున్నామని, ఇందులో అన్ని రకాల సైజులవి ఉంటాయని అన్నారు. ఆయా మండలాలకు జడ్పీటీసీ సభ్యుల ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు. విద్యార్థులు, యువకులు, కాలనీ సంఘాలు, అపార్ట్‌మెంట్ సంఘాలు పెద్ద వినాయకులను ఉచితంగా తీసుకపోవచ్చునని ఆమె తెలిపారు. ప్రకృతిని రక్షించాలని, చెరువులోని నీళ్లను పరిశుభ్రంగా ఉంచాలని అందులోని చేపలు ఇతర జీవరాశులకు హాని లేకుండా చేయాలని, అందుకు మట్టి వినాయకులనే పూజించి నిమజ్జనం చేయాలని ఆమె కోరారు. ఈ నెల 20 నుంచి వినాయకుల విగ్రహాల పంపిణీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి మండల అధ్యక్షుడు తొగిటి అంజయ్య, దురిశెట్టి ప్రభాకర్, జె అంజయ్య, చందా రామకృష్ణ, కిరణ్‌రావు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తుల ఉమ

రాష్ట్రానికి సిరిసిల్ల ఆదర్శంగా ఉండాలి

● పురపాలక, ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు ● సిరిసిల్లలో మంత్రి పోచారంతో కలిసి పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: కాళేశ్వరం ఎత్తిపోతలతో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అంది జిల్లా సస్యాశ్యామలంగా మారనుందని, సిరిసిల్ల అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండాలని పురపాలక ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు అన్నారు. సిరిసిల్ల మండలం సర్దాపూర్ వద్ద నూతనంగా రూ. 10 కోట్లతో నిర్మించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనాల సముదాయాన్ని, రూ. 3 కోట్లతో నిర్మించిన వ్యవసాయ గోదాంలను వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. సిరిసిల్లలో నూతనంగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ కులవృత్తుల ద్వారా ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గొల్ల కుర్మలకు జిల్లాలో మొదటి విడతలో 16,200ల యూనిట్లకు గానూ, 2,400ల యూనిట్లను అందించామని తెలిపారు. కలెక్టర్లే గొర్రెలు, చేప పిల్లల కొనుగోలు కోసం ఉరుకులు పరుగుల మీద వెళ్తున్నారన్నారు. పాకాల చెరువు వద్ద పెంచిన తాళ్లను ఇప్పటికే గీత కార్మికులు పరిశీలించారని చెప్పారు. తాటి మొక్కలు పెంచడానికి జిల్లాలోని ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తామని వెల్లడించారు. భూమితో పాటు ఉచితంగా తాటి మొక్కలు, డ్రిప్ స్ప్రింకర్లను కూడా అందిస్తామని తెలిపారు.

ఒకప్పుడు అసెంబ్లీ సమావేశాలంటే ప్రభుత్వం భయపడుతుం డేదని, ప్రతిపక్షాలు ఎండిపోయిన వరి, మొక్కజొన్న కంకులు పట్టుకొని కరెంట్, సాగునీరు లేదని ప్రదర్శనలు చేసేవారని గుర్తుచేశారు. ఇప్పుడు అసెంబ్లీ ఏలా నడుస్తుందో ప్రజలు గమనించాలని కోరారు. ప్రభుత్వం మాట్లాడుతుంటే వినే ఓపిక లేక ప్రతిపక్షాలే పారిపోతున్నాయని విమర్శించారు. అందుకు కేసీఆర్ నాయకత్వం, అమలు చేస్తున్న పథకాలే నిదర్శనమని స్పష్టం చేశారు. రైతులకు రూ. 70 వేల కోట్ల రుణమాఫీ చేశామని, సిరిసిల్లలోనే రూ. 240 కోట్లు మాఫీ చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి రూ. 4 వేల చొప్పున రెండు పంటలకు పెట్టుబడి ఇవ్వబోతుందని తెలిసి ఢిల్లీ పెద్దలే నోరెళ్లబెట్టారన్నారు. పంజాబ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణలో రుణమాఫీ ఏలా చేశారో తెలుసుకొని రమ్మని బృందాన్ని పంపించిందని తెలిపారు. అది ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు మాత్రం అర్థం కావడం లేదని విమర్శించారు.


కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పోచారం

ఒకప్పుడు కరెంటు కోసం రైతులు సబ్‌స్టేషన్‌లను ధ్వంసం చేసి కేసుల పాలయ్యేవారన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తామంటే, రేతులే వద్దని ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందంటే, కేసీఆర్ నాయకత్వ పటిమను గుర్తించాలని కోరారు. ఎంపీ వినోద్‌కుమార్ తెలంగాణకు రెండు కృషి విజ్ఞాన కేంద్రాలను మంజూరు చేయించారని, సిరిసిల్ల, పాలమూరు జిల్లాల్లో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. నేత కార్మికులకు ప్రభుత్వం నుంచి రూ. 225 కోట్ల ఆర్డర్లు ఇచ్చి ప్రతి నెలా రూ. 15 వేలకు పైగా వేతనం అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. నేత కుటుంబాల ఆడపడుచులకు ఉపాధి అవకాశాల కోసం త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపెరల్ పార్కును ఏర్పాటు చేసుకోబోతున్నామని స్పష్టం చేశారు. మరమగ్గాల ఆధునీకరణ, యారన్ బ్యాంక్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. సమావేశంలో ఎంపీ వినోద్‌కుమార్, జడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎమ్మెల్యే రమేష్‌బాబు, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, కలెక్టర్ కృష్ణభాస్కర్, వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రవీణ్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్‌రెడ్డి, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగ, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, జడ్పీటీసీ పూర్మాణి మంజుల, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, ఏఎంసీ చైర్మన్ జిందం చక్రపాణి, జడ్పీటీసీలు శరత్‌రావు, తోట ఆగయ్య, సిద్ధం వేణు, ఎంపీపీలు జూపల్లి శ్రీలత, అక్కరాజు శ్రీనివాస్, గంగసాయవ్వ, ఎలుసాని సుజాత, మాజీ ఎంపీపీ గోపాల్‌రావు, సర్పంచ్ అగ్గిరాములు, మాజీ సెస్ చైర్మన్లు చిక్కాల రామారావు, అల్లాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

22న హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 22న ఉమ్మడి జిల్లా సబ్‌జూనియర్ బాలుర (అండర్-15) జట్టు ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. రామడుగు మండలంలోని జడ్పీహెచ్ఎస్ మైదానంలో ఉదయం 10 గంటల నుంచి పోటీలను నిర్వహించనున్నామని జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి నర్సయ్య, బాసరవేణి లక్ష్మన్ తెలిపారు. 1-1-2002 తర్వాత జన్మించిన వారు పోటీలకు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు జనన ధ్రువపత్రంతో పీడీ రవికుమార్‌కు రిపోర్టు చేయాలని తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 29, 30,31 తేదీల్లో రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు 9963102377లో సంప్రదించాలన్నారు.

'ఈటలకు 50 లక్షల చెక్కు అందజేత'

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: స్థానిక రోడ్లు, భవనాల విశ్రాంతి గృహంలో ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌కు ఎన్టీపీసీ యాజమాన్యం కార్పొరేట్ సామాజిక భద్రత కార్యక్రమం కింద ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పాఠశాలలకు డ్యూయల్ డెస్క్‌లను పంపిణీ చేయడానికి 50 లక్షల చెక్కును శుక్రవారం అందజేశారు. డ్యూయల్ డెస్క్‌లకు కోటి రూపాయలు ఇస్తామన్న ఎన్టీపీసీ యాజమాన్యం ఇదివరకే 50 లక్షలు ఇచ్చారని, మళ్లీ ఇప్పుడు ఎన్టీపీసీ హెచ్‌ఆర్‌హెడ్ ఎంఎస్ రమేశ్, సీఎస్సార్ డిప్యూటీ మేనేజర్ ఈ జీవన్‌రాజు 50 లక్షల చెక్కును అందజేశాని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎన్టీపీసీ హెచ్‌ఆర్‌హెడ్ ఎంఎస్ రమేశ్, సీఎస్సార్ డిప్యూటీ మేనేజర్ ఇ జీవన్‌రాజు, ముఖ్య ప్రణాళికా అధికారి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు


మంత్రికి చెక్కు అందజేస్తున్న ఎన్టీపీసీ అధికారులు

న్యాయమడిగితే థర్డ్ డిగ్రీ ప్రయోగించడమా?

● బాధ్యులైన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలి ● భూనిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

లక్ష్మీనగర్: న్యాయం చేయాలని అడిగిన సుందిళ్ల బ్యారేజికి సంబంధించిన భూనిర్వాసితుడిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి చితకబాదడం ఏమిటని భూనిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి స్వామి, భూనిర్వాసితుడు చంద్రమోహన్ ప్రశ్నించారు. సుందిళ్ల బ్యారేజీ నిర్మాణం కోసం మంథని మండలం సిరిపురం గ్రామస్థులు తమ భూములను ఇచ్చారని, నష్టపరిహారం కింద ఎకరానికి రూ.8లక్షలు ఇచ్చారన్నారు. ఇతర ప్రాంతాల్లోని భూనిర్వాసితులకు అదనంగా చెల్లించిన మొత్తాన్ని సుందిళ్ల భూనిర్వాసితులకు వర్తింప చేస్తామని ఒప్పంద సమయంలో అధికారులు మాట ఇచ్చారని వారు తెలిపారు. నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని తన భూమిలో శాంతియుతంగా నిరసన తెలిపినందుకు చంద్రమోహన్‌పై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రభుత్వం బాధ్యులైన పోలీసులపై తగిన చర్యలు తీసుకొని బాధితులకు అదనపు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కార్పొరేటర్లు బొంతల రాజేష్, కొలిపాక సుజాత, తానిపర్తి గోపాల్‌రావు, శైలజ, వెంగళ పద్మ, వంగ శ్రీనివాస్, తిప్పారపు శ్రీనివాస్, ముస్తాఫా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్, మహంకాళి స్వామి

మంథని ఎస్సైపై చర్యలు తీసుకోవాలి..

- సీపీకి భూనిర్వాసితుడి వినతి

గోదావరిఖని: తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన మంథని ఎస్సై ఉపేందర్‌పై చర్యలు తీసుకోవాలని మంథని మండలం సిరిపురం గ్రామానికి చెందిన భూనిర్వాసితుడు చంద్రమోహన్ రామగుండం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం సీపీ కార్యాలయంలో అతడు వినతిపత్రం సమర్పించాడు. ఎస్సై ఉపేందర్‌రావు 11వ తేదీన మధ్యాహ్నం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రపదజాతంలో దూషిస్తూ రోకలి బండలు ఎక్కించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని తెలిపారు. విషయం బయటపెడితే మళ్లీ కేసు పెట్టి జైలుకు పంపుతానని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ విషయంపై విచారణ జరిపి ఎస్సై ఉపేందర్‌రావు, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరాడు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పథకాల అమలులో ఫస్ట్...తలసరి ఆదాయంలో లాస్ట్..

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జిల్లా తలసరి ఆదాయంలో రాష్ట్రంలోనే చిట్టచివరి స్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ దిశగా 'నిన్నటి నేపథ్యం...రేపటి సంకల్పం' పేరిట సామాజిక, ఆర్థిక సర్వే చేయించగా, వివిధ జిల్లాల్లో ఆసక్తికరమైన అనేక విషయాలు వెలుగు చూశాయి. తలసరి ఆదాయంలో హైదరాబాద్ జిల్లా మొదటి స్థానం దక్కించుకోగా జిల్లా చివరి స్థానంలో నిలవడం కలవర పరుస్తోంది. రాజకీయ, సామాజిక అంశాల్లో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దీనికితోడు యాసంగిలో వరి ధాన్యం కొనుగోళ్లు, ఎస్సెస్సీ ఫలితాల్లో, స్వచ్ఛ్‌భారత్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, సాదాబైనామాల క్రమబద్ధీకరణలో ఇటీవల జిల్లా మొదటి స్థానంలో నిలిచి తెలంగాణ రాష్ట్రానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ప్రజల జీవన ప్రమాణ స్థాయిని సూచించే తలసరి ఆదాయంలో మాత్రం చిట్టచివరకు చేరుకుంది. జిల్లాలో తలసరి ఆదాయం పెంచే దిశగా పాలకులు, అధికారులు దృష్టి సారించక పోవడమే దీనికి కారణమని వాదనలు వినిపిస్తున్నాయి.

● వ్యవసాయంతో నిలకడ లేని ఆదాయం

పూర్తిగావ్యవసాయంపైనే ఆధారపడిన జిల్లాలో జనాభా సుమారు 9లక్షల పూగానే ఉంది. ఇందులో 1,55,181 మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 1,45,218 హెక్టార్ల భూమి సాగుకు యోగ్యమైంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువద్వారా రెండు పంటలకు నీరు అందుతోంది. రైతులు పూర్తిగా వ్యవసాయంపైనే పెట్టుబడి పెట్టి, దానినే జీవనాధారంగా మార్చుకున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, కరువు కాటకాలు, గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి కారణాలతో వ్యవసాయ రంగం నిలకడ లేకుండా పోయింది. జిల్లా పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడినా ప్రధానంగా వరి సాగు, మొక్కజొన్న, పసుపు పంటలను సాగు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లలో స్థూల ఉత్పత్తిని అంచనా వేయడంతోపాటు జీడీపీ పెరిగినట్లుగా ఆర్థిక సర్వే ఫలితాలు వెల్లడించింది. 2011-12లో ఉత్పత్తి తలసరి ఆదాయంతో, 2015-16 ఆదాయాన్ని పోల్చి చూస్తే జిల్లా చివరి స్థానంలో ఉన్నట్లు ప్రకటించింది. వరుసగా మూడేళ్లపాటు వర్షాభావం, ప్రాజెక్ట్ అడుగంటడంతోపాటు బావులు, చెరువులు, కుంటల్లో పూర్తిగా నీరు లేకుండా పోయింది. వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలైంది. అక్కడక్కడ నీటి వనరు లతో రైతులు పంటలను సాగు చేసినా గిట్టుబా టు ధర పలకలేదు. దీంతో జిల్లా తలసరి ఆదాయం భారీగా తగ్గిందని నిపుణులు పేర్కొంటున్నారు.

● పరిశ్రమలు లేకపోవడం

జిల్లా పరిశ్రమ రంగంలో వెనకబడింది. వరి, మొక్కజొన్న, పసుపు పంటలతోపాటు మామిడి సాగు విస్తీర్ణం భారీగా ఉన్న అనుబంధ పరిశ్రమలు లేకపోవడంతో తలసరి పెరగడం లేదు. ప్రతీ నెల ఇంత ఆదాయం వస్తుందనే లెక్కలు వేసుకునే పరిస్థితి లేకపోవడంతో జిల్లా ప్రజల తలసరి ఆదాయం రోజురోజుకు తగ్గుతోంది. 2011-12లో జిల్లా జనాభా 6,54,790 ఉండగా, తలసరి ఆదాయం రూ. 56,636గా ఉంది. 2015-16లో జిల్లా జనాభా 8,87,661 ఉండగా, తలసరి ఆదాయం రూ. 77,669గా ఉంది. జనాభా పెరిగినా ఆ దిశగా తలసరి ఆదాయం పెరగలేదు. దీనికి కారణం నిలకడ లేని ఆదాయమే ప్రధానమని నిపుణుల అంచనా. మరోవైపు ముత్యంపేట చక్కర పరిశ్రమ కాయిలా పడింది. మేడిపెల్లి, తాటిపెల్లి గ్రామాల శివారులో ఏర్పాటు చేసిన సోయామిల్ పరిశ్రమ ప్రారంభంలోనే మూతపడింది. ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు చొరవ తీసుకుంటుండగా జిల్లాలో 101 పరిశ్రమలు సుమారు రూ.485 కోట్లతో స్థాపించేందుకు దరఖాస్తులు వచ్చాయి. ఇందులో రూ.262 కోట్లతో 61 పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులు ఇచ్చామని, దీని ద్వారా సుమారు 872 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు పరిశ్రమలు స్థాపించేందుకు చర్యలు లేవు. నిజానికి వరి పంట అధికంగా ఉన్న దృష్ట్యా పారాబాయిల్డ్ రైస్‌మిల్లులు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. మొక్కజొన్న పంట, పసుపు పంట ఎక్కువ సాగు ఉన్న దృష్ట్యా వాటి అధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. ఉత్తర తెలంగాణలోనే మామిడి పంట సాగు విస్తీర్ణం కూడా మామిడి ప్రాసెసింగ్ యూనిట్ వంటివి ఏర్పాటు చేసే ఉపాధి అవకాశాలు లభిస్తాయి. చిన్న తరహా,కుటీర పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువకులకు శిక్షణ ఇచ్చి అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే జిల్లాలో తలసరి ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది.

● టూరిజం కారిడార్‌తో

జగిత్యాలను అధ్యాత్మికత జిల్లాగా కూడా పిలుస్తారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధి పొందిన కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం, చారిత్రక నేపథ్యం ఉన్న ధర్మపురి నృసింహస్వామి, పెంబట్లలోని దుబ్బరాజేశ్వరస్వామి ఆలయాలు, దేశంలోనే రెండవదిగా పిలుస్తున్న త్రికూటాలయం జిల్లాలోనే ఉన్నాయి. శాతవాహనుల తొలి రాజధానిగా పిలవబడుతున్న కోటి లింగాల, అసియాలోనే అరుదైనదిగా చెబుతున్న నాగులపేట సైఫన్ వంటి అరుదైన ప్రదేశాలు ఉన్నాయి. దక్షిణ కాశీగా పిలవబడుతున్న వేములవాడ రాజరాజేశ్వస్వామి నుంచి అనుసంధానం చేస్తూ కొండగట్టు, ధర్మపురిని అధ్యాత్మిక కారిడార్‌గా ఏర్పాటు చేస్తే టూరిజం అభివృద్ధి చెంది దానిపై ఆధారపడిన వారికి ఉపాధి అవకాశాలు పెరిగి తలసరి ఆదాయం మెరుగుపడనుంది.

● వలసలతో తగ్గిన ఆదాయం

జిల్లాలో వలసలు బాగా ఉండడంతో కూడా తలసరి ఆదాయం తగ్గుతోంది. జిల్లా వ్యవసాయ రంగంపై ఆధారపడినా అనేక వొడిదుడుకుల మధ్య పంటలు సాగు చేయలేక, గిట్టుబాటు కాక అనేక మంది వలస పోతున్నారు. ముంబాయ్‌తోపాటు, గల్ఫ్‌దేశాలకు జిల్లా నుంచి దాదాపు లక్ష మందికిపైగా వలసలు వెళ్లారు. వారు కాస్తాకూస్తో సంపాదిస్తున్నా వారి ఆదాయం తలసరి ఆదాయంలో జమ కావడం లేదు. వారు స్థానికంగా లేకున్న జనాభాలో వారిని లెక్కిస్తూనే ఉన్నారు. సూక్ష్మ, స్థూల స్థాయిలో తలసరి ఆదాయాన్ని లెక్కలు వేస్తున్న ప్రభుత్వం వ్యక్తి గత ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుని జీవన ప్రమాణ స్థాయిని నిర్ణయిస్తోంది. వ్యక్తి యొక్క ఆదాయాన్ని వైయష్టిక తలసరి ఆదాయమని, దేశ ప్రజల ఆదాయాన్ని జాతీయ తలసరి ఆదాయమని పేర్కొంటారు. జిల్లా జనాభాను, ఆ జిల్లాలో సృష్టించిన ఆధాయంతో లెక్కగట్టి తలసరి ఆదాయాన్ని నిర్ణయిస్తారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 31 జిల్లాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర తలసరి ఆదాయాన్ని ప్రకటించింది. 2011-12 నుంచి 2015-16 సంవత్సరం వరకు రాష్ట్రంలో స్థూల ఉత్పత్తి పెరగడంతోపాటు తలసరి ఆదాయం రెట్టింపైనట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. దీంతో జిల్లా ప్రజల తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉన్నట్లు సర్వే ద్వారా తేలింది. పాలకులు, అధికారులు ఇప్పటికైన చొరవ తీసుకొని జిల్లా యువకులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. చిన్న తరహా, కుటీర పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రణాళిక బద్ధంగా ఇలాంటి చర్యలు తీసుకుంటేనే రానున్న రోజుల్లో జిల్లా ప్రజల తలసరి ఆదాయం పెరగనుంది.

నిలకడ లేని ఆదాయంతో

బి.రాంప్రసాద్ శర్మ, కామర్స్ లెక్చరర్, జగిత్యాల.



జిల్లాలో నిలకడ లేని ఆదాయంతో తలసరి తగ్గింది. జనాభా ఎక్కువగా ఉన్నా సృష్టించబడిన ఆదాయం తక్కువగా ఉంది. వ్యవసాయ రంగం ఎక్కువగా ఉన్నా ఆదాయంలో నిలకడ లేదు. ప్రతీ నెల, ప్రతీ వ్యక్తికి ఇంత ఆదాయం వస్తుందనే అంచనాలు లేవు. పరిశ్రమలు లేకపోవడంతో ఉపాధి అవకాశాలు లభించక వలసలు వెళ్తున్నారు.

ఉపాధి కల్పించాలి

సిహెచ్‌వీ ప్రభాకర్‌రావు, విద్యావంతుల వేదిక అధ్యక్షుడు, జగిత్యాల.



జిల్లాలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో తలసరి ఆదాయం తగ్గుతోంది. జిల్లా నుంచి ఎక్కువ మంది ముంబాయి, గల్ఫ్ ప్రాంతాలకు వెళ్లడంతో వారి ఆదాయం లెక్కింపు జరగడం లేదు. వరి, మొక్కజొన్న, పసుపు పంట ఎక్కువగా ఉన్న దృష్ట్యా వాటి ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆధ్యాత్మిక కారిడార్‌ను కూడా ఏర్పాటు చేస్తే ఆదాయం పెరుగుతుంది.

జిల్లాకు మరో రెండు విద్యాలయాలు

జగిత్యాల అర్బన్: జిల్లాలో మరో రెండు విద్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. నూతన జిల్లాల్లో కొత్తగా నవోదయ, కేంద్రీయ పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈనెల 10న రాజ్యసభ సభ్యుడు ఎంఎ.ఖాన్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ తెలంగాణాలో కొత్తగా ఏర్పడిన 21 జిల్లాల్లో కేంద్రీయ విద్యా సంస్థలు, జవహార్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందా? కేంద్ర ప్రభుత్వం విద్యా సంస్థలను మంజూరు చేసిందా? అనిప్రశ్నించారు. ఇందుకు స్పందించిన కేంద్ర మానవ వనరుల అభివృద్ధి సహాయ మంత్రి ఉపేంద్ర కుశ్వాహ్ మాట్లాడుతూ తెలంగాణ నుంచి 16 జిల్లాలో ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు వచ్చాయన్నారు.2014తర్వాత కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో ఇలాంటి విద్యాలయాలు లేకపోతే అయా జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన జిల్లాల జాబితాలో జగిత్యాల జిల్లా కూడా ఉంది.



మెడికల్ కళాశాల ఏర్పాటుకు రౌండ్ టేబుల్ సమావేశం

ఇప్పటికే అత్యుత్తమ విద్యాలయాలు

జిల్లా ఇప్పటికే అత్యుత్తమ విద్యాలయాలను కలిగి ఉంది. కొండగట్టు ప్రాంతంలో జెఎన్‌టీయూ కళాశాల, కోరుట్లలో వెటర్నరీ కళాశాల, జగిత్యాల రూరల్ మండలంలోని పొలాసలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, అగ్రికల్చర్ బీఎస్సీ, పీజీ కళాశాల, జగిత్యాల జిల్లా కేంద్రంలో నర్సింగ్ కళాశాల వంటి అత్యుత్తమ కళాశాలలు ఉన్నాయి. వీటికితోడు ఇటీవలే ప్రభుత్వం బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, అర్బన్ రెసిడెన్షయల్ పాఠశాల వంటి విద్యాలయాలను ఏర్పాటు చేసింది.

మెడికల్ కళాశాలను ఏర్పాటుకు పెరుగుతున్న మద్దతు

జగిత్యాల ఐదు జిల్లాలకు ఒక కూడలిగా ఉండడంతో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్‌కు రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. ఇటీవల కరీంనగర్‌లో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అమరణ నిరాహార దీక్షకు పూనుకున్న విషయం తెలిసిందే. ఇదే క్రమంలో పొన్నం దీక్షకు ఇతర జిల్లాలకు చెందిన అన్ని పార్టీల నాయకులతోపాతోపాటు జిల్లా నాయకులు కూడా వెళ్లి మద్దతు ప్రకటించారు. కరీంనగర్‌లో ఇప్పటికే రెండు మెడికల్ కళాశాలలు ఉన్నా మరో మెడికల్ కళాశాల కోసం పొన్నం ప్రభాకర్ దీక్షకు దిగారు. ఒక్క మెడికల్ కళాశాల కూడా లేని జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను ప్రభుత్వానికి వినిపించలేకపోవడంపై జిల్లా వాసుల్లో తీవ్ర నిరసన వ్యక్తమైంది. జిల్లాలో కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడిని తేవాలని సోషల్ మీడియాలో ప్రచారం జోరందుకుంది. జగిత్యాలలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో టీడీపీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులతో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు.

మరింత అభివృద్ధి చెందాలి

-రాజశేఖర్, ఉపాధ్యాయ సంఘం నాయకుడు, జగిత్యాల.



జిల్లాలో మరిన్ని విద్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. విద్యాపరంగా మరింత అభివృద్ధిని సాధించాలి. ఐదు జిల్లాలకు కూడలిగా ఉన్న జగిత్యాలలో ఇతర జిల్లాకు చెందిన విద్యార్థులు సైతం వచ్చి చదువుకుంటున్నారు. జిల్లాలో విద్యాభివృద్ధికి మరిన్ని నూతన విద్యాలయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలి

అయిల్నేని సాగర్‌రావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు, జగిత్యాల.



జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలి. రెండు కళాశాలలు ఉన్న కరీంనగర్‌లో మరోటి ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నిరాహార దీక్షకు దిగారు. పొన్నం దీక్షకు ఇక్కడి నాయకులు వెళ్లి మద్దతు తెలిపారు. కానీ జగిత్యాలలో మాత్రం మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ముందుకు రావడం లేదు.

జగిత్యాలలో

భారీ వర్షం

జలమయమైన లోతట్టు ప్రాంతాలు



జగిత్యాలలో ప్రవహిస్తున్న నీరు

జగిత్యాల అగ్రికల్చర్: జగిత్యాలలో శుక్రవారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఆకాశం తెల్లవారుజాము నుంచే మేఘావృతమైంది. ఉదయం నుంచి వర్షం కురిస్తూనే ఉంది. జగిత్యాలలో 16.4 మిల్లీమీటర్ల వరకు వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని లోతట్టుప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై నుంచే నీరు ప్రవహించింది. నాలుగైదు రోజులుగా ఎండ తీవ్రత పెరుగడంతో శుక్రవారం కురిసిన వర్షానికి వాతవరణం చల్లబడింది. కురిసిన వర్షంతో ఎండిపోతున్న పంటలకు ఊపిరి పోసినట్లైయిందని అన్నదాతులు ఆనందం వ్యక్తమైంది.

ట్రెండ్



న్యూ లుక్.. నయా మోడల్

● అదరగొడుతున్న వాష్‌బేసిన్లు


● వివిధ రకాలలో రెజీన్‌బౌల్స్, గ్లాస్‌బౌల్స్, పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్‌ల అమ్మకాలు

గణేశ్‌నగర్: మారుతున్న కాలానికి అనుకూలంగా ఇంటీరియర్స్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రతి ఒక్కరు తమ ఇంటిని, కార్యాలయాన్ని కొత్త లుక్‌లో ఉండేలా చూసుకుంటున్నారు. ప్రస్తుతం రకరకాల వాష్‌బేసిన్స్, పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. ఉన్నత, మధ్యతరగతి ప్రజలు ముందస్తుగానే ప్రణాళికతో నిర్మించుకునే ఇంటిలో అందంగా ఉండేందుకు వాష్‌బేషన్‌లను వాటికి అనుకూలమైన ట్యాప్స్‌ను అమర్చుకొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఎల్టా, నేషియన్, క్లిమాసింక్, కన్స్‌వేక్షన్, నిమా, డెస్సా ఆఫ్ పెడల్ స్టాల్స్ లాంటి వాష్‌బేషన్‌లు, డ్యూరవిట్ వంటి ఇంపోర్టటెడ్ ఐటమ్స్ కూడా కరీంనగర్‌లో లభ్యమవుతున్నాయి. గ్రానైట్ రాయి పైన పెట్టేందుకు అందమైన రెజీన్‌బౌల్స్, గ్లాస్‌బౌల్స్‌తో పాటు పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్ వివిధ మోడల్స్‌లో కస్టమర్స్‌ను ఆకట్టుకునే విధంగా షాప్ యజమానులు అందుబాటులో ఉంచుతున్నారు. మామూలు వాష్‌బేషన్ రూ. 1,100 నుంచి 13 వేల వరకు అందుబాటులో ఉండగా బ్రాండెడ్, ఇంపోర్టటెడ్ వాటికి ధరలు వేలలో ఉండడం అతిశయోక్తి కాదు. పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్ వివిధ రకాల్లో ఉన్నటువంటి ట్యాప్స్ సుమారు 5 వేల రూపాయల నుంచి ఆపై చిలుకు ధరల్లో అందుబాటులో ఉన్నాయి. జిల్లా కేంద్రాల్లో స్టార్ హోటల్స్, రెస్టారెంట్స్‌లలో అందరిని ఆకట్టుకునేందుకు ఇంపోర్టటెడ్ వాష్‌బేసిన్లు, ట్యాప్స్ ఏర్పాటు చేస్తున్నారు. కరీంనగర్‌లో ప్రతీ ఒక్క ఇంపోర్టటెడ్ బ్రాండెడ్ ఐటమ్స్ అందుబాటులోకి రానున్నట్లు షాపు యజమానులు తెలిపారు. ప్రస్తుతం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కస్టమర్స్ కొత్తధనం కోసం ఎరురి చూస్తూ బ్రాండెడ్ ఐటమ్స్‌ను కోరుకుంటున్నారని ,వారికి అందుబాటులోకి తక్కువ ధరలకే బ్రాండెడ్ ఐటమ్స్ అందుబాటులో ఉంచుతున్నామంటున్నారు.











నాణ్యత గల వాష్‌బేసిన్లే అడుగుతున్నారు..

జి అనంతరెడ్డి, లక్ష్మి డీలర్స్ షాపు యజమాని

గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అమ్మకాలు బాగున్నాయి. ఆనందంగా ఉంది. కస్టమర్లు వారికి నచ్చిన విధంగా వాష్‌బేసిన్లు, ట్యాప్స్‌లను వివిధ బ్రాండెడ్ కంపెనీలే అందుబాటులో ఉంచాం. హంధికేర్, జాకీవార్ లాం టి బ్రాండెడ్ కంపెనీల వాష్‌బేసిన్లు ఢిల్లీ, హైదరాబాద్ నగరాల నుంచి తీసుకొచ్చి వినియోగదారులకు అందిస్తున్నాం అమ్మకాలు పెరగడంతో ఆనందంగా ఉంది.



కొండపై గల కనకసోమేశ్వర ఆలయం వ్యూ


కమనీయం...

కనక సోమన్న కొండ అందాలు...


సోమన్న కొండపై గల ప్రకృతి అందాలు భక్తులు, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి... మెట్‌పల్లి డివిజన్‌లో అతిపెద్ద కొండపై కొలువైన కనకసోమేశ్వరుడిగా పేరుగావిస్తున్న సోమేశ్వరుడిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు పచ్చని వాతావరణం కనవిందు చేస్తోంది. గుట్ట ఎక్కేనుంచి మొదలు, మధ్య మధ్యలో, గుట్ట ఎక్కిన తరువాత కిందకు చూస్తే కనిపించే ప్రకృతి భక్తులను ఆకట్టుకుంటోంది. కొండ అందాలను 'ఆంధ్రజ్యోతి' తన కెమెరాలో ఇలా బంధించింది. -మల్లాపూర్



సోమేశ్వర దేవస్థానం




కొండ చుట్టూ ప్రకృతి అందాలు











ఆలయానికి వెళ్లే దారి

గుట్ట చుట్టూ పరుచుకున్న పచ్చదనం

ఆలయానికి వస్తున్న భక్తులు

చూపు తిప్పనివ్వని అందాలు...

నిజాం నిర్మించిన భవనం..

కళావిహీనం..

● శిథిలావస్థలో అనంతారం అతిథి గృహం... ● విలువైన ఫర్నీచర్ అపహరణ


ఇల్లంతకుంట : నిజాం ప్రభువుల కాలంలో నిర్మించిన అతిథి గృహం పాలకుల నిర్లక్ష్యం వల్ల శిథిలావస్థకు చేరుకుంది. అందులోని విలువైన వస్తువులు అపహరణ గురయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో 1960వ సంవత్సరంలో అతిథిగృహాన్ని నిర్మించారు. గ్రామంలో ప్రాజెక్టు నిర్మాణ సమయం లో అధికారులు ఈ అతిథి గృహంలోనే ఉండేవారు. గతంలో ఈ ప్రాంతానికి ఏ అధికారి, నాయకుడు వచ్చినా అతిథి గృహంలోనే బస చేసేవారు. 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండే అతిథి గృహ ఆవరణలోనే పోలీస్‌స్టేషన్ ఉండేది.. ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం, స్థానిక ప్రజాప్రతినిధుల అలసత్వం వల్ల అతిథిగృహం నిరాదరణకు గురయ్యింది. దీంతో ఇందులో ఉన్న విలువైన టేకు మంచాలు, కుర్చీలు, ఇతర వస్తువులు అపహరణకు గురయ్యాయి. గ్రామస్థులు అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకపోయినా పట్టించుకునే వారు కరువయ్యారు. అతిథి గృహంలో ఉండే వాచ్‌మెన్‌ను సైతం ప్రాజెక్టుకు అనుసంధానం చేశారు. దీంతో ఆ గృహాన్ని పట్టించుకునేవారు కరువయ్యారు. మండలంలోని అనంతగిరి సమీపంలో రిజార్వాయర్ నిర్మిస్తున్న ప్రభుత్వం అనంతారం అతిథి గృహాన్ని కూడా బాగుచేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని మండలవాసులు అభిప్రాయపడుతున్నారు.



శిథిలావస్థకు చేరిన అతిథి గృహం

అథితి గృహాన్ని బాగుచేయాలి

చల్ల నారాయణ, మాజీ నీటివినియోగదారుల సంఘ అధ్యక్షుడు



శిథిలావస్థలో ఉన్న అతిథి గృహాన్ని బాగుచేయాలి. మండలానికి ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చినప్పుడు బాగా ఉపయోగపడుతుంది. నిజాం ప్రభువుల కాలంలో నిర్మాంచిన భవనం శిథిలమై పోవడం బాధాకరం. భవనంలోని ఫర్నీచర్ అపహరణకు గురయ్యింది. స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకువెళ్లాం.

గత వైభవాన్ని పునరుద్ధరించాలి

బొల్గం రేణుక, సర్పంచ్ అనంతారం



అతిథి గృహానికి పూర్వవైభవం తీసుకరావాలి. మరమ్మతులు చేపడుతామని ఇచ్చిన హామీలు నెరవేరలేదు. అతిథి గృహాన్ని బాగుచేస్తే సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. అనంతగిరి రిజర్వాయర్‌కు సమీపంలో ఉండటం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

నిరుపయోగంగా విశ్రాంతి భవనం

● మాయమైన ఫర్నీచర్ ● పట్టించుకోని అధికారులు

ధర్మారం : ధర్మారం మండల కేంద్రంలో రాష్ట్ర రహదారి పక్కన నిర్మించిన పంచాయతీరాజ్ శాఖ విశ్రాంతి భవనం వృథాగా ఉంది. 15 ఏళ్ల క్రితం అతిథి గృహాన్ని ప్రారంభించిన అతిథులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. కనీసం పట్టించుకున్న వారే కరువయ్యారు. మండల కేంద్రంలో 10లక్షల రూపాలతో నిర్మించిన విశ్రాంతి భవనాన్ని 2002వ సంవత్సరంలో అప్పటి అటవీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. అప్పటి నుంచి అతిథి గృహాన్ని వినియోగంలోకి తీసుకురాలేదు. ఈ అతిథి గృహాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరింది. ఈ భవనం ఉన్నప్పటికీ మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు సైతం ఉపయోగించలేదు. అకస్మికంగా మండల పర్యటనకు వచ్చిన మంత్రులు, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల నాయకుల ఇళ్లల్లోకి వచ్చి వెళ్తున్నారు. దీంతో సామాన్య ప్రజలు వారిని కలసి సమస్యలను విన్నవించలేకపోతున్నారు.

అదే విధంగా అతిథి గృహంలోని ఫర్నీచర్ మాయమైంది. ఈ ఫర్నీచర్ గురించి అనేక సార్లు మండల స్థాయి అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకొక సారి జరిగే మండల సర్వసభ్య సమావేశాల్లో చాలాసార్లు ఈ అతిథి గృహం గురించి చర్చిస్తున్నా ఫలితం కానరావడంలేదు. వృథాగా ఉంటున్న ఈ అతిథి గృహంలో ఎక్కవగా పంచాయితీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అథితి గృహంలో అన్ని సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.





వృథాగా ఉన్న విశ్రాంతి భవనం

వినియోగంలోకి తీసుకురావాలి

సిరిపురం సత్యనారాయణ, ట్రస్మా నాయకుడు



వృథాగా ఉంటున్న గెస్ట్‌హౌస్‌ను వినియోగంలో తీసుకురావాలి. మండల పర్యటనుకు వచ్చిన మంత్రులు, ఉన్నతాధికారులకు ఈ గెస్ట్‌హౌస్ ఎంతో ఉపయోగపడుతుంది. అం తేకాకుండా ప్రైవేట్ సమావేశాలకు కూడా అ నువుగా ఉంది. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. గతంలో కూడా ఇక్కడి గెస్ట్‌హౌస్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఉన్నతాధికారులకు తెలియజేశాం. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలి.

మరమ్మతు చేయాలి

కాంపెల్లి రాజేశం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు



ఈ అతిథి గృహాన్ని పూర్తి సాయిలో మరమ్మతు చేయించి అందులో ఫర్నీచర్ ఏర్పాటు చేయాలి. అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని రాష్ట్ర రహదారిపై అందిరికి ఉపయోగపడేలా ఉన్న గెస్ట్‌హౌస్‌ను వినియోగించాలి.మండలానికి మంత్రులు వచ్చినప్పుడు వారికి వినతిపత్రాలు సమర్పించలేక పోతున్నాం. ఇందుకోసం చర్యలు తీసుకోవాలి.

జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

చంద్రప్రకాష్, ఇన్‌చార్జి ఎంపీడీవో



పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌ను వినియోగంలోకి తీపుకురావడం కోసం ఉమ్మడి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఇటీవల ఉమ్మడి జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో దృష్టికి తీసుకెళ్లాం. వినియోగంలోకి తీసుకురావడానికి మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తామని చెప్పారు. ప్రస్తుతం గెస్ట్‌హౌస్‌లో ఫర్నీచర్, మరమ్మతులకు కోసం ఎన్ని నిధులు అవసరమో అంచనా వేసి మళ్లీ ప్రభుత్వానికి నివేదిస్తాం.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶..........
2. SGNI ▶..........
3. FTLI ▶..........
4. CPYO ▶..........

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶..........
2. వేశంమాన ▶..........
3. కాగారారం ▶..........
4. వాదేయంల ▶..........

చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!


చిట్టి లిటిల్స్

చుక్కలు కలపండి



World Photography Day

స్మైల్ ప్లీజ్





ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?

రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.


టీచర్ : !!!!!!!!!

రంగులు వేయండి



క్రాస్ వర్డ్

music editing sound reports voice weather sports announce



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY

జంతర్‌మంతర్ : 1. విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

చెప్పగలరా? : ఆయువు

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
BR Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BR Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
HVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN CINEMAS - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN CINE SQUARE ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX KVK ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
S2 వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్
"విజయ్ దేవరకొండ" నటించిన
YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా షెహెన్‌షా ఎ/సి - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX KVK విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

KFC ENTERTAINMENT

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	**సినీపోలీస్** మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	**సినీటౌన్** ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	**సినీపోలీస్** మంత్రమాల్ - అత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	**టివోలీ** సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	**సినీపోలీస్** సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	**ఏషియన్** ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	**బిగ్‌సినిమాస్** - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	**ఏషియన్** సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	**బిగ్‌సినిమాస్** లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	**ఏషియన్** లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	**మీరజ్** శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	**ఏషియన్** శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	**సినీప్లానెట్** ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	**ఏషియన్** గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
		ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా** ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

నేడే చూడండి



పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 11.45AM, 11.00PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 11.00,4.55,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 11.00 PM
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 11.00,2.40,7.55
PVR ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 11.55,2.40,5.25,10.50
INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 10.40,7.35
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 10.55,7.15
Big Cinemas Ameerpet బిగ్ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,4.40
Big Cinemas Shameerpet లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 11.20,4.55,10.30
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 2.20, 7.15
Cinépolis మంత్రామాల్ ఎ/సి- అత్తాపూర్ 10.40,3.50,10.20
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00, 4.40
మీరజ్ శాలిని శివాని ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.15
ASIAN ఎంక్యూబ్ ఎ/సి- అత్తాపూర్ 11.00,4.50

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్ | శెట్టి మల్టీప్లెక్స్ ఎ/సి - గుల్బర్గా
ముక్తా ఎ2 ఎ/సి - గుల్బర్గా | మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గా

RAGHUVARAN IS BACK

ఈనెల **25**న బ్రహ్మాండమైన విడుదల




సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి
లక్ష్మీకళ - మూసాపేట్	PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	INOX - బంజారాహిల్స్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	INOX ఎ/సి - కాచిగూడ	Cinetown సినీటౌన్ - మియాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా	Big Cinemas Ameerpet ఎ/సి - అమీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	Big Cinemas ఎ/సి - శామీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
ASIAN షా షహెన్‌షా - చింతల్	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	SVC ప్రతీమ - కరీంనగర్
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ఎస్2 - వరంగల్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి	Big Cinemas ఎ/సి - అమీర్‌పేట్	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	Cine Planet ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట | **విశ్వరూప** 70 ఎ/సి - కొత్తగూడెం
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్ | **రాజా** డీలక్స్ ఎ/సి - కరీంనగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్ | ASIAN **శ్రీదేవి** ఎ/సి - హన్మకొండ
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్ | GEETHA ASIAN **గీతా** ఎ/సి - నిజామాబాద్

త్వరలో: **వెంకటేశ్వర** ఎ/సి - మరిపెడ, **వెంకటేశ్వర** - తిరుమలగిరి

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్

35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

PRASADS 11.30,5.00,8.15	T ఇసిఐఎల్ - 2.15,9.15
PVR - మాదాపూర్ 1.00,7.25	INOX - బంజారాహిల్స్ 2.25,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ASIAN - అత్తాపూర్ 1.30PM
Cinemas Ameerpet ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinépolis Attapur - అత్తాపూర్ 7.35PM	Cinetown - మియాపూర్ 2.30PM
TIVOLI 11.00,10.00PM	ASIAN - హన్మకొండ - 4.50PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
ASIAN - ఉప్పల్ 1.45,7.45	

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC **ప్రతిమ** - కరీంనగర్ | SVC **దేవి** - జనగాం | SVC **రామకృష్ణ** - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్


రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, -------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A,



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special


B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

1. **తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?**
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా

2. **ఈల్ అనేది ఒక ....**
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. **కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?**
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. **కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?**
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. **వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?**
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. **కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?**
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. **కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.**
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. **పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?**
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. **ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?**
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. **'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?**
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. **'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?**
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. **కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?**
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. **'కానిబాల్స్' అంటే?**
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. **కింది వాటిలో జలచర క్షీరదం?**
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. **వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?**
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. **కింది వాటిలో అవశేష అవయవం?**
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. **'మస్క్యులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?**
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. **చేప ప్రధాన విసర్జక పదార్థం?**
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. **కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?**
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. **కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?**
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. **చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?**
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. **ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?**
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. **కింది వాటిలో చేపల లక్షణం కానిది?**
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. **మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?**
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. **'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?**
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. **ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?**
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. **అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?**
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. **కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?**
ఎ) పెరిఫ్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం

29. **చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?**
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. **కింది వాటిలో ఎగిరే చేప ఏది?**
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. **పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?**
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. **మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?**
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. **సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?**
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. **టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?**
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. **'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?**
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. **చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?**
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. **పాలలో ఉండే ప్రోటీన్ ఏది?**
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. **కింది వాటిని జతపరచండి.**
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. **మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?**
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. **'పెప్సిన్' అనేది ఒక ......**
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. **కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?**
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. **ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?**
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. **పాలలో లభించని పోషక పదార్థం?**
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. **హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?**
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. **వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....**
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. **ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?**
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. **మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?**
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ

48. **బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?**
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. **కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?**
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. **పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?**
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి
2) ఎ	10) బి	18) ఎ
3) ఎ	11) డి	19) బి
4) ఎ	12) డి	20) డి
5) డి	13) డి	21) ఎ
6) బి	14) డి	22) బి
7) సి	15) సి	23) ఎ
8) ఎ	16) ఎ	24) సి

25) ఎ	34) బి	43) సి
26) ఎ	35) డి	44) డి
27) సి	36) ఎ	45) బి
28) సి	37) డి	46) ఎ
29) డి	38) బి	47) బి
30) బి	39) డి	48) ఎ
31) ఎ	40) బి	49) బి
32) ఎ	41) సి	50) డి
33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984

- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542

- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు

ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ డే



జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రకృతి అందాలు, ప్రజల జీవన విధానాన్ని వివరిస్తున్న అద్భుత దృశ్యాలివి. కనువిందు చేసే చిత్రాలు కొన్నైతే ఆలోచింపజేసేవి మరొకొన్ని. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పాఠకుల కోసం ఆంధ్రజ్యోతి ప్రత్యేకం..

- ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్





కోటి భావాలకు ప్రతీక








రాంమోహన్ తీసిన చిత్రాలు

జగిత్యాల టౌన్: జగిత్యాలకు చెందిన రాంమోహన్ చిన్ననాటి నుంచి ఫొటోగ్రఫీపై ఉన్న మక్కువతో వృత్తిగా ఎంచుకున్నాడు. కెమెరానే తన జీవితంగా మలుచుకొని ఎన్నో అద్భుతాలను తన కెమెరాలో బంధించి అనేక అవార్డులు సొంతం చేసుకున్నాడు. 1983లో హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రశంసపత్రం, 1984లో కోరుట్లలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం, 1986లో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. 1988లో విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించాడు. 1989లో భీమిలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి పొందాడు. 2001లో కరీంనగర్ శాతవాహన కళోత్సవాల్లో ప్రథమ, 2002లోనూ ద్వితీయ, 2003లో ప్రథమ బహుమతి సొంతం చేసుకున్నాడు. 2007లో ఫొటోగ్రఫీలో జాతీయ స్థాయి ప్రశంసప్రతాన్ని అందుకున్నాడు. 2008లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పోట్రేట్ ఫొటోగ్రఫీ మెరిట్ అవార్డు సొంతం చేసుకున్నాడు. ఆయన 2009లో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు.



కాలం మారింది..

కడార్ల రాంమోహన్, ఫొటోగ్రాఫర్, జగిత్యాల



ప్రస్తుత హైటెక్ యుగంలో ఫొటోగ్రఫీలో చాలా మార్పు వచ్చింది. గతంలో డార్క్ రూంలో ఫిల్మ్ ద్వారా ఫొటోలు ప్రింట్ తీశాం. ప్రస్తుతం అంతా డిజిటల్ మయమైంది. ఫొటో తీసిన వెంటనే చూసుకునే టెక్నాలజీ రూపొందింది


● రాణిస్తున్న శ్రీనివాస్



శ్రీనివాస్ తీసిన చిత్రం

మల్యాల: మల్యాలకు చెందిన మండలోజు శ్రీనివాస్ ఫొటో గ్రాఫీలో రాణిస్తున్నాడు. సృజనాత్మకత ఉన్న ఫొటోలు తీస్తూ ప్రకృతి అందాలకు జీవం పోస్తున్నాడు. జాతీయ, రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో బహుమతులు, ప్రశంసలు అందుకున్నాడు.

విభిన్నంగా ఉండాలనే..



మండలోజు శ్రీనివాస్

విభిన్నంగా ఉండాలనేది నా అభిమతం. అందుకే సృజనాత్మకంగా ఉండేలా ఫొటోలు తీయడం అలవర్చుకున్న పురాతన, చారిత్రక ఆలయాలు, విశేషాలకు సంబంధించిన ఫొటోలు తీస్తున్న.

ఆలయాల్లో శ్రావణ సందడి

- ధర్మపురికి తరలివచ్చిన భక్తులు
- జగిత్యాలలో కుంకుమ పూజలు



జగిత్యాలలో కుంకుమ పూజ

ధర్మపురి: శ్రావణ మాసం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో చివరి శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. సంతోషిమాత, మహాలక్ష్మి దేవాలయాల్లో ఉపావాస దీక్షతో ఉన్న మహిళలు ఉద్యాపన, కుంకుమ, పూజలు చేశారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమార్చన, లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు. అమ్మవారిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించారు. అనంతరం ఆలయం వరకు మంగళ హారతులతో శోభాయాత్ర చేపట్టారు. వేద పండితులు బొజ్జ సంపత్‌కుమార్, రాజు, ఆలయ అర్చకులు కొరిడె బాలకృష్ణ, మధ్వాచారి రాధిక-పవన్‌కుమార్, ఒజ్జల లింగన్న పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక లక్ష్మీ నృసింహ స్వామి అనుబంధ ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు.

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలు శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. అష్టలక్ష్మీ సహిత లక్ష్మీనారాయణ ఆలయంలో స్వామి వారిని రూ.లక్షా 16వేల నోట్లతో అందంగా అలంకరించారు. అనంతరం మహిళలు కుంకుమపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ గరిపెల్లి శంకర్, శమంత, తవుటు రామచంద్రం, గంప వేణుగోపాల్, బొడ్ల ప్రభాకర్, రాచకొండ రజిత, చంద సునిత, రాధిక, మాధవి, లత, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

వాసవిమాత ఆలయంలో జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ వైశ్ ఫెడరేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో 108 మంగళ హారతులతో వాసవిమాతకు పూజ నిర్వహించారు. అనంతరం 200మంది మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ మహిళా అధ్యక్షురాలు పిప్పరి అనిత, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాల్తెపు శంకర్, యువజన విభాగం జిల్లా కోశాధికారి గుడికందుల మహేష్, పాల్తెపు అరుణ, పోకల సునిత, కెఎల్వి కృష్ణ, జైశెట్టి రమేష్ పాల్గొన్నారు.